సంపుటం 13 సంచిక 68 రిజిస్టర్ నెం. H 45 స్థాపితము 1925

గోలకొండపత్రిక

18—3—1960 హైదరాబాదు శుక్రవారం సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి ఎం. ఎ. 4 పేజీలు 7 నయాపైసలు

ఇండియా- పాకిస్తాన్ ఆర్థిక చర్చలు

న్యూఢిల్లీ, మార్చి 17: ఇండియా- పాకిస్తాన్ ఆర్థిక చర్చలు మార్చి 24న కాలక్రమంలో పారిస్‌లో మళ్ళీ ప్రారంభమవుతాయని అధికారికంగా ప్రకటించబడింది. చర్చలు మూడురోజులు జరుగుతాయి. కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ మురార్జీదేశాయ్ పాకిస్తాన్ ఆర్థికాధికారుల్ని కలుసుకొనే నిమిత్తం మార్చి 21న బయలుదేరి వెళ్ళనున్నారు. మంత్రుల చర్చలకు ముందు మార్చి 22, 23 తేదీలలో ఉభయదేశాల ఆర్థికశాఖాధికారుల చర్చలు జరుగుతాయి. చర్చల్ని కుదించుకొని భారత ప్రతినిధి వర్గం మార్చి 28న ఢిల్లీకి తిరిగివస్తుంది.

గవర్నరుఉత్తర్వుకు కారణాలుచెప్పనిరాకరణ

హైదరాబాదు, మార్చి 17. అమూల్యా మాణ్యాయేరంలో ముగ్గురాయి రామాంతర్ కాలావతికి బొంబాయి హైకోర్టుడివిజన్ బెంచి గవర్నరు ఆర్డరు ఉత్తర్వుకు కారణాలను సుప్రీం హైకోర్టుకు తెలియచెయ్యవలసిన బొంబాయి ప్రభుత్వం నిరాకరించినది. ఆ కారణాలు చెబితే రాజ్యానికి హాని కలుగుతుందని ఒక న్యాయమూర్తి శ్రీ దేశాయ్ అడ్వొకేటు జనరల్ శీతల్వాడ్‌ని ప్రశ్నించగా ప్రభుత్వం సెక్రెటేరియట్‌లో ఉన్నదని శీతల్వాడ్ అన్నారు. ఆ కారణాల్ని వెల్లడించకూడదని గవర్నరు ప్రభుత్వం ఆదేశించినదని అడ్వొకేట్ జనరల్ అన్నారు.

వివిధ అభివృద్ధి పథకాలఅమలుకు ఋణసేకరణ సంకల్పం

సాంఘిక సంక్షేమ కృషిలో స్వచ్ఛందసంస్థల ప్రముఖపాత్ర

వ్యవస్థ యథాతథంగా వుండాలని శ్రీమతి దుర్గాబాయి దేశముఖ్ ఉద్ఘాటన

సాంఘిక సంక్షేమ షష్ఠ వార్షికమహాసభ ప్రారంభం

న్యూఢిల్లీ, మార్చి 17

పంచాయతీ చట్టాలు అమలులోఉన్న రాష్ట్రాలలో స్త్రీల, బాలల, వికలాంగుల సంక్షేమ కార్యక్రమాలు సమర్థంగా అమలు జరిగేందుకు యిప్పటివలెనే స్వచ్ఛందసంస్థలే వాటికి బాధ్యత వహించడం ముఖ్యమని కేంద్ర సంఘ సంక్షేమ సంస్థ అధ్యక్షురాలు శ్రీమతి దుర్గాబాయి దేశ్‌ముఖ్ ఈవాళ ఇక్కడ రాష్ట్ర సంఘ సంక్షేమ సలహా సంఘాల అధ్యక్షుల షష్ఠ వార్షిక మహాసభలో ప్రసంగిస్తూ అన్నారు.

స్వచ్ఛంద సంస్థలకు గ్రాంటులు మంజూరు చేసేందుకు సంబంధించిన సూత్రావళిని క్రోడీకరించడం, వివిధ తరగతుల నిర్బంధికి తగు శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటుచేసి తగు ఉద్యోగ నిబంధనలు రూపొందించడం అవసరమని ఆమె అన్నారు.

స్వచ్ఛంద సంస్థల పాత్ర

ప్రభుత్వపు ప్రజాస్వామిక వికేంద్రీకరణ యిప్పుడు ఆమోదింపబడిన విధానమనీ, ప్రభుత్వ వ్యవహారాలు అలాగే సాగాలనీ, అభివృద్ధి, సంక్షేమ పథకాలు ఈసూత్రాలకులోబడేలమలు జరగాలనీ అంతేగాని భిన్నంగా ఉండరాదనీ శ్రీమతి దేశ్‌ముఖ్ అన్నారు

స్వచ్ఛందసంస్థలు తతరగతి లోనే వస్తాయనీ, దీక్షాపరులయిన అనేకమంది కార్యకర్తల జీవిత కృషి ఫలితమే ఆ సంస్థలనీ వాటిపై పంచాయతీ సమితి పెత్తనం చెలాయిస్తే అవి సమర్థముగా పని చేయజాలవనీ ఆమె చెప్పారు.

రాష్ట్రపు సర్వతో ముఖాభివృద్ధికి పంచాయితీ సమితులే సంపూర్ణబాధ్యత అనీ, మరే సంస్థఅయినా దానికి పోటీ సంస్థగానే పరిగణించబడుతుందనిఅంటున్నారనీ, అయితే స్వచ్ఛంద సేవకులు సంక్షేమ కార్యక్రమాలను నిర్వహించాలనే ప్రాతిపదిక భావానికివిఘాతం కలుగుతుందనీ పంచాయతీలకు ఆర్థిక వనరులు పరిమితంగా ఉండడంవలనా, పాలనానుభవం తగినంత లేకపోవడం వలనా, పైగా అవి భారీ ఆర్థికాభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించవలసి ఉండటము వలనా ఆ సంస్థలో సంక్షేమ కార్యక్రమాలను నిర్లక్ష్యం చేయవచ్చునని, అంతేగాకుండా సంక్షేమ కార్యక్రమాలపై అనవసరంగా పార్టీల రాజకీయాల ప్రభావం తప్పకపడుతుందనీ ఆమె చెప్పారు. సంక్షేమ కార్యక్రమాలపై పంచాయతీల పెత్తనం ఉంటే స్వచ్ఛంద సంస్థలు ఇంకా అనేక ఇబ్బందులకు లోనవుతాయనీఅంటేగాకుండా ఒక వైపున విశ్రీంద్రీకరణ జరుగుతూ ఉంటే పనిఅంతా పంచాయతీసమితులలోనే కేంద్రీకరించడం విరుద్ధమనీ శ్రీమతి దేశ్‌ముఖ్ అన్నారు.

ఇవి భారత ప్రభుత్వంలో ఉన్న అధికారులు తప్పకుండా అతిశ్రద్ధగా పరిశీలించ వలసిన ముఖ్యమయిన ప్రాథమిక విషయాలని ఆమె వక్కాణించారు. "ప్రణాళికా సమితి, ఈ విషయంలో సంబంధంగల మంత్రిత్వ శాఖలూ ఈసమస్యలు సంబంధించిన వివిధ అంశాలనుపరిశీలిస్తున్నాయి. అవి వీలయినంత త్వరలోనే ఆచరణ సాధ్యమయిన పరిష్కారం సూచించగలవని నా విశ్వాసము" అన్నారు శ్రీమతి దుర్గాబాయి దేశ్‌ముఖ్.

సంక్షేమ కార్యకర్తలకు శిక్షణ

సంక్షేమ కార్యకర్తల శిక్షణను గురించి ప్రస్తావిస్తూ ఇతర రంగాలలో అనేకమంది కార్యకర్తలు నిపుణులుగా తర్ఫీదు పొందుతూ ఉండగా సంక్షేమ కార్యకర్తల శిక్షణకు సంబంధించి కృషి సాగడంలేదని ఆమె అన్నారు. అతి ముఖ్యమయిన యీ సమస్యపట్ల ప్రముఖ స్వచ్ఛందసంస్థలు ఇతోధికమయిన శ్రద్ధ వహించడం అవసరమని శ్రీమతి దేశ్‌ముఖ్ ఉద్బోధించారు.

సంక్షేమ రంగంలో పనిచేస్తున్న సంస్థలకు ప్రభుత్వ యిరవులనుంచి క్రమబద్ధంగా సొమ్ము అందజేసే విషయాన్ని గురించి ప్రస్తావిస్తూ కేంద్ర సాంఘిక సంక్షేమ సంస్థ యిందుకు కొంత కృషి సాగించిందనీ, అయితే గుర్తించబడిన సంస్థలు విద్యాసంస్థలకు వలెనే తమ నిర్వహణవ్యయంనిమిత్తం గ్రాంటులుగా యేటికేటికప్పుడు నిర్ణీత మొత్తాలలో ప్రభుత్వం వద్దనుంచి ఆర్థిక సహాయం పొందేందుకు యింకా చాలా కృషి సాగవలసి వుందనీ అన్నారు.

రాష్ట్రప్రభుత్వాలేజాబ్దతవహించి, గ్రాంటులను రాష్ట్ర సంక్షేమ సంఘాల ద్వారా స్వచ్ఛంద సంస్థలకు అందజేయాలనీ, కేంద్ర సాంఘిక సంక్షేమ సంస్థ పెట్టబడి వ్యయానికీ, అభివృద్ధి కృషికీ మాత్రమే గ్రాంటులు యివ్వాలని సాంఘిక సంక్షేమ కార్యక్రమ పరిశీలక బృందం సిఫార్సు చేసింది. తాను యీ సిఫార్సును ఆమోదిస్తున్నాననీ, అయితే యీ సిఫార్సుకు సంబంధించిన రెండు ముఖ్యమైన విషయాలను రాష్ట్ర ప్రభుత్వాలుగుర్తించవలసి వుంటుందనీ ఆమె అన్నారు. ఈ బాధ్యతను స్వీకరిస్తే రాష్ట్ర ప్రభుత్వాలు యిందుకుగాను పటా కొన్ని లక్షలు కేటాయించవలసి వుంటుంది. రెండవది, రాష్ట్ర ప్రభుత్వాలు తమ సాంఘిక సంక్షేమ శాఖలకూ, సాంఘిక సంక్షేమ సలహా సంఘాలకూ సుస్పష్టంగా నిర్వచింపబడిన విధులను అప్పగించాలి. ఏ విధమైన ఆటంకమూ లేకుండా యీ గ్రాంటులు మంజూరు చేసేందుకు రాష్ట్రసంఘాలకు అధికారమివ్వాలి. జాతీయ ప్రణాళికలో సంక్షేమ పథకాలు సమర్థంగా నిర్వహించబడేందుకు ఇదే ఏకైక మార్గం. ఇది ఎంత త్వరగా జరిగితే దేశానికి అంత మంచిది.

సర్వత్రా, ముఖ్యంగాఅంతర్జాతీయ వర్గాలలో కేంద్ర సంక్షేమ సంస్థ కృషికి పరిగణన పెరుగుతున్న విషయాన్ని గురించి, అంతకు ముందు శ్రీమతి దేశ్‌ముఖ్ ప్రస్తావించారు. సాంఘిక సంక్షేమ కార్యక్రమాల వ్యవస్థీకరణ, నిర్వహణను గురించిన యునైటెడ్ నేషన్సు ఆసియా, దూర ప్రాచ్య మహాసభ భారతదేశంలో యీ మధ్య జరగడం దీనికొక ప్రబల నిదర్శనమన్నారు. ఆ తర్వాత ఇద్దరు అంతర్జాతీయ నిపుణులు దేశంలో రెండు దూర రాష్ట్రాలలో కేంద్ర సాంఘిక సంక్షేమ సంస్థ పథకాలు ఎలా అమలు జరుగుతున్నాయో ప్రత్యేక పరిశీలన జరిపి "అమూల్యమైన కృషి బాగా జరిగిందని" వర్ణించారు.

ఈ సంస్థ ప్రతిపత్తిని గురించి ప్రస్తావిస్తూ, కార్యనిర్వాహక ప్రభుత్వ మద్దతుతో, యించుమించు పూర్తి స్వయం పాలనాధికారంతో యీ సంస్థ యివ్వడు నిర్వహించబడుతున్న తీరే కొనసాగాలని తన అభిమతమైనా, న్యాయశాస్త్ర నిపుణులు మరింత స్పష్టంగా నిర్వచించబడిన పద్ధతి కావాలంటున్నారనీ, యీ సంస్థను చట్టబద్ధమైన స్వయం నిర్ణయాధికారంగల సంస్థగా మార్చే విషయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తోందనీ ఆమె వెల్లడించారు.

సాంఘిక సంక్షేమ రంగంలో కృషి ప్రమాణాల ప్రాముఖ్యాన్ని గురించి కూడా శ్రీమతి దేశముఖ్ ప్రస్తావించారు. నాణ్యం, పరిమాణాలు-యివి వట్టి మాటలు కావనీ, అవి అర్థవిస్ఫోరకమైనవని. అవసరాలను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ, తదనుగుణంగా తగిన కార్యక్రమ వ్యవస్థను రూపొందిస్తూ, లక్ష్యాన్ని విస్మరించకుండా, లక్ష్యం వైపు పురోగమించాలని శ్రీమతి దుర్గాబాయ్ దేశముఖ్ ఉద్బోధించారు.

రాష్ట్రఅసెంబ్లీలో శ్రీ అల్లూరి సూచన

గ్రామీణ విద్యుచ్ఛక్తి పథకాలకు అధిక ప్రాధాన్యం యివ్వబడుతుందనిమంత్రి వివరణ

హైదరాబాద్, మార్చి 17

వివిధ అభివృద్ధి పథకాలకు ధనాన్ని సేకరించడానికి ఋణాన్ని సేకరించే విషయాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పరిశీలిస్తున్నదని పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు నేడు రాష్ట్రశాసనసభలో ప్రకటించారు.

విద్యుచ్ఛక్తి, విద్యుచ్ఛక్తి పథకాలకు రు 8 కోట్ల డిమాండ్లపై జరిగిన చర్చకు జవాబిస్తూ శ్రీ అల్లూరి అలా అన్నారు. ఈ సభ ప్రతిపక్ష కోత తీర్మానాలను త్రోసివేసి డిమాండ్లను మంజూరిచేసింది.

శ్రీ అల్లూరి తన ప్రసంగంలో విద్యుచ్ఛక్తి పథకాలకు ఋణాన్ని సేకరించాలని సభ్యులే చాలసార్లు సూచించారన్నారు. విద్యుచ్ఛక్తి పథకాలకోసం వివిధ యితర అభివృద్ధి హెడ్‌జక్టుల అమలు విషయంలో మాదిరి ఋణాన్ని సేకరించే ప్రశ్నను ప్రభుత్వం పరిశీలిస్తున్నదన్నారు.

రాష్ట్ర తృతీయ పంచవర్ష ప్రణాళికలోవిద్యుచ్ఛక్తిఅభివృద్ధికి రు. 90కోట్ల ఖర్చులంచనా వేయబడిందన్నారు. దానిని ప్లానింగ్ కమీషన్‌ఆమోదించగలదనే ఆశాభావాన్ని వ్యక్తపరిచారు.

రాష్ట్రం వెనుకబడిఉంది

పవర్ పథకాలకు బడ్జెటులో కేటాయించిన మొత్తంసరిపోదని చాలమంది సభ్యులు విమర్శించారని. యితర రాష్ట్రాలతో పోల్చితే విద్యుచ్ఛక్తి అభివృద్ధి రంగంలో ఆంధ్రప్రదేశ్ బాగా వెనుకబడిఉందనీ ఆయనన్నారు దీనికి అనేకకారణాలున్నవి. మద్రాసురాష్ట్రంలోభాగంగా ఉండగాఆంధ్రప్రాంతానికి అభివృద్ధిలో చాల అన్యాయం జరిగింది. మిగిలినరాష్ట్రాలఅభివృద్ధి 50 ఏండ్లుగాజరుగుతున్నా, యీరాష్ట్రాభివృద్ధి ఏడేండ్లక్రితమేప్రారంభమైనది.

కొద్దిగ్రామాలకే విద్యుచ్ఛక్తి

ఆంధ్రలో 26500 గ్రామాలలో 300 గ్రామాలకే 1958 నాటికి విద్యుచ్ఛక్తిఉంది. అప్పటినుండి1400గ్రామాలకు విద్యుచ్ఛక్తి సరఫరాచేయబడింది. ఏటా 400 గ్రామాలకు విద్యుచ్ఛక్తి సరఫరాచేయాలని నిర్ణయించబడింది.

ఇకముందు విద్యుచ్ఛక్తిఅభివృద్ధిపథకాల్ని చేపట్టడంలో ఇరిగేషన్ సౌకర్యాలు ఏర్పాటైన ప్రాంతాలకు ప్రాధాన్యము లభిస్తుంది. మొత్తం ఖర్చులో 60 శాతం అట్టి ప్రాంతానికే వినియోగించబడును.

విద్యుచ్ఛక్తి పథకాల విషయమైవిచక్షణ చూపబడుతున్నదనే ఆరోపణను ఖండిస్తూ యీ విషయమై జిల్లావారీ వివరాల్ని శ్రీఅల్లూరి తెలియజేశారు. గ్రామాలకు ప్రాధాన్యం యివ్వబడుతుందన్నారు.

రాష్ట్రంలో కేంద్రప్రాజక్టులు

కేంద్రం ప్రారంభించే పథకాలు కొన్ని రాష్ట్రంలో నెలకొల్పబడేట్లు చేయడానికి ప్రభుత్వంశక్తికొలదీ కృషి చేస్తుందని శ్రీ అల్లూరి అన్నారు. విశాఖపట్నం లేక రామగుండంలో భారీవిద్యుచ్ఛక్తి ఫ్యాక్టరీని నెలకొల్పాలని కోరబడింది.

ఎలక్ట్రికల్ వస్తువుల నాణ్యాన్ని పరీక్షించే ఒక లేబొరేటరీ త్వరలోనే రాష్ట్రంలోనెలకొల్పబడుతుందన్నారు.

చర్చ వివరాలు

అంతకుముందు శ్రీ వెల్లంకి విశ్వేశ్వరరావు (కమ్యూ) చర్చను ప్రారంభిస్తూ రాష్ట్రంలో విద్యుచ్ఛక్తిని అభివృద్ధి పరచవలసినఆవశ్యకతను రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి నచ్చచెప్పలేకపోవడం శోచనీయమన్నారు,

శ్రీ మతి సుమిత్రాదేవి (కాం) విద్యుచ్ఛక్తి శాఖ పనిచేసే విధానాన్ని విమర్శించారు.

శ్రీమతి వి. రుక్మిణీదేవి (కాం) గ్రామీణ ప్రాంతాలలో రైతులకు విద్యుచ్ఛక్తి చౌకగా లభించేటట్లు శ్రద్ధ వహించాలన్నారు.

శ్రీ నాగినేని వెంకయ్య(స్వతంత్ర) యితర శాఖలలోచేసిన పొదుపు యీ విద్యుచ్ఛక్తి అభివృద్ధికి వినియోగించాలన్నారు.

శ్రీ కాకానివెంకటరత్నం (కాం) గ్రామాల వైద్యుతీకరణ చాల నెమ్మదిగా జరుగుతుందన్నారు.

శ్రీ దుస్నేకుల రామబ్రహ్మం (కాం) యితర రాష్ట్రాలలో కంటె యిక్కడ విద్యుచ్ఛక్తి రేట్లు ఎక్కువన్నారు. శ్రీపసల గోపాలరెడ్డి (కాం) డిపాజిట్ల రేట్లను- అధమం సాంకేతిక కనెక్షన్లకు- తగ్గించాలన్నారు.

శ్రీ ఎన్.వి.కె. ప్రసాద్ (కమ్యూ) రామగుండం- వరంగల్ మధ్యగల గ్రామాలకు విద్యుచ్ఛక్తిని ఏర్పాటు చేయాలన్నారు.

శ్రీ నంబూరి శ్రీనివాసరావు (కాం) హరిజనవాడలలోవీధిదీపాలను వేయడానికిప్రాధాన్యమివ్వాలన్నారు

శ్రీ ఇ. జనప్ప (కాం) నారాయణపేటలో యూనిట్‌కు ఏడణాలరేటు వసూలు చేయబడుతున్నదన్నారు.

శ్రీసానికొమ్ముకాశిరెడ్డి(కమ్యూ) విద్యుచ్ఛక్తి పథకాల్ని పరిశీలించి వివిధ ప్రాంతాల అవసరాలనుబట్టి వాటిని సమన్వయపరిచే సూచనలు చేయడానికి శాసనసభ్యులు, యితరులతో ఒక కమిటీని వేయాలన్నారు.

నిర్బంధోచిత ప్రాథమిక విద్యా పథకాలు

కేంద్రప్రభుత్వ సూచనల ప్రకారం రూపొందించబడినవని అసెంబ్లీలో విద్యామంత్రి వివరణ

హైదరాబాద్, మార్చి 17

భారత ప్రభుత్వం పేర్కొన్న కార్యక్రమం ప్రకారమే తృతీయ పంచవర్ష ప్రణాళికలో రాష్ట్రంలో నిర్బంధోచిత ప్రాథమిక విద్యను ప్రవేశపెట్టడానికి తగుపథకాలు రూపొందించబడినవని విద్యామంత్రి శ్రీ బులుసు ప్రభాకర పట్టాభిరామారావు నేడు రాష్ట్ర శాసన సభలో ప్రకటించారు.

వచ్చే ఆర్థిక సంవత్సరానికి విద్యకు రు. 15,40,16,000 డిమాండ్లనుమంత్రి ప్రతిపాదించారు. ప్రస్తుత ఆర్థికసంవత్సరంలో ప్రభుత్వం పెట్టిన ఖర్చుకు ఇది 69,30,700 ఎక్కువ.

శ్రీ పట్టాభి రామారావు తమ ప్రసంగంలో యీ బృహత్పథకంలో ఏర్పాట్ల సమీకరణకు ఒక ప్రత్యేకాధికారి నియమించబడినట్లు చెప్పారు, ఈ నిర్బంధవిద్యాపథకం అమలులోనికి వచ్చిన తర్వాత అవసరమయ్యే ఉపాధ్యాయులకోరకు శిక్షణ కార్యక్రమం ప్రారంభమైనది. 10 సెకండరీ, 15 ప్రాథమిక శిక్షణవిభాగాలు తెరవబడినవి. వచ్చే ఆర్థిక సంవత్సరం భారత ప్రభుత్వంతో సంప్రతించి మరి కొన్నిటిని తెరవడం జరుగుతుంది: భారత ప్రభుత్వం శిక్షణ కార్యక్రమానికయ్యే వ్యయం భరిస్తుంది.

ప్రాథమిక విద్యా విస్తరణ

నిర్బంధవిద్యనుఅమలుజరిపేముందు ప్రాథమిక విద్యా విస్తరణ కార్యక్రమం కొనసాగుతుంది. వచ్చే ఆర్థిక సంవత్సరానికి 2 వేలమంది ఉపాధ్యాయులు ప్రస్తుతంనున్న, ముందు తెరవబోయే పాఠశాలలలో నియమించబడుతారు.

విద్యావంతుల నిరుద్యోగం

విద్యావంతులలో నిరుద్యోగాల్ని నివారించేనిమిత్తం వచ్చేపదు కేంద్రం ప్రారంభించిన పథకాలక్రింద 2 వేల మంది ఉపాధ్యాయుల్ని నియమిస్తామన్నారు. యీపథకంక్రింద యీఏడు 1600 మంది ఉపాధ్యాయులు నియమించబడుతారు. అందుగల ఉపాధ్యాయులకు 200 ఇండ్లు నిర్మించబడుతాయి.

ప్రజాస్వామ్య వికేంద్రీకరణ

ప్రజాస్వామ్య వికేంద్రీకరణపథకంక్రింద గత డిసెంబర్‌లో నెలకొల్పబడిన పంచాయితీ సమితులు, జిల్లాపరిషత్తులు ప్రాథమిక సెకండరీ విద్యా సంస్థల నిర్వహణనుచేపట్టగలవన్నారు. తమ ప్రతినిధులద్వారా నేప్రస్తుతంగల పాఠశాలల్ని నిర్వహించుకొంటూ తమ ప్రాంతాలలో విద్యావ్యాప్తికి కృషిచేయడానికవకాశమిచ్చే చాల ముఖ్యమైన సంస్కరణ యిది.

ఆసంస్థల ఆర్థికస్థోమత సరిగాలేనందున వారికి భవననిర్మాణం, పరికరాలకొరకు 100 శాతం గ్రాంటు యివ్వాలని ప్రభుత్వం నిర్ణయించినదన్నారు. ప్రయివేటు పాఠశాలలకు గ్రాంట్లశాతం 75 నుండి 80 శాతానికి పెంచబడింది.

సెకండరీ విద్యాభివృద్ధి

సెకండరీ విద్యాభివృద్ధికై సెకండరీ పాఠశాల విద్య పూర్తయిన తరువాత ఉపాధ్యాయశిక్షణను పొందుతామని వ్రాసియిచ్చే బాలికలకు 10, 11 తరగతులలో 3లకు రు. 20 చొప్పున స్టయిపెండ్ యివ్వడానికి నిర్ణయించబడిందన్నారు.

అప్‌గ్రేడ్ అయిన ఉన్నత పాఠశాలలలోని 11, 12 తరగతుల ఉపాధ్యాయుల జీతాలు పెంచబడినవి. 12వ తరగతిలో 50 స్కాలరుషిప్పులు మంజూరుచేయబడినవి.

విశ్వవిద్యాలయాలు

మూడు విశ్వవిద్యాలయాలకు ప్రభుత్వం యిచ్చే అడ్‌హాక్ గ్రాంటులకు తోడు, ఆంధ్ర, శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయాలకు రు. 2 లక్షల చొప్పున, ఉస్మాని యా విశ్వవిద్యాలయానికి రు. 4 లక్షల గ్రాంటు అభివృద్ధితర ఖర్చు యివ్వబడుతుందన్నారు.

శ్రీ శీర్ల బ్రహ్మయ్య(కాం) హిందీ విశ్వవిద్యాలయాన్ని నెలకొల్పాలన్నారు. శ్రీమతి చోడగం అమ్మన్న రాజా (కాం)బేసికు పాఠశాలలు సక్రమంగా నడవడంలేదనీ, వీటిని పునర్నిర్మించాలనీ అన్నారు.

శ్రీ జె.టి. ఫెర్నాండెజ్ (నామినేటెడ్) మైనారిటీలహక్కుల్ని పరిరక్షించాలన్నారు,

శ్రీ ఆర్. వి. రామకృష్ణరాజు (కాం) పటాస్కర్ అవార్డు ఫలితంగా మద్రాసుకు తరలివెళ్ళే ప్రాంతాలలో తెలుగులో విద్యాబోధనసౌకర్యాల్ని కొనసాగించుమని మద్రాసు ప్రభుత్వాన్ని కోరాలన్నారు. సంగీతం, నృత్య, నాటకాలకు ప్రత్యేకశాఖను నెలకొల్పాలన్నారు.

శ్రీ కల్లూరి సుబ్బారావు (కాం) బేసిక్ పాఠశాలన్నిటిపై పంచాయితీ సమితులకుపర్యవేక్షణాధికారంఉండాలన్నారు.

మాజీ విద్యామంత్రి శ్రీ గోపాలరావు ఎక్బోటె (కాం) విద్యాభివృద్ధికి బడ్జెట్‌లోని 25 శాతాన్ని కేటాయించాలన్నారు. బాలికల విద్యాభివృద్ధి అభివృద్ధి చెందలేదన్నారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (స్వ) జిల్లాలలో అనుబంధ కళాశాలలో ఎం. ఏ. తరగతుల్ని ప్రారంభించాలన్నారు. గ్రంథాలయాలకు ఒక ప్రత్యేకడైరెక్టోరేట్ అవసరమన్నారు

ప్రతిపక్షనాయకుడు శ్రీ పుచ్చలపల్లి సుందరయ్య ప్రస్తుత విధానం కొనసాగితే 1965 నాటికి 6-11 సంవత్సరాల మధ్యవయస్సుగల పిల్లలందరికి ప్రాథమిక విద్యను సమకూర్చే పథకం జయప్రదం కాదన్నారు.

నవాబులు, రాజాలవంటి ధనికులపై అధిక పన్నులువేసి, రాష్ట్రప్రభుత్వోద్యోగుల జీతాలకు రు. 100 పరిమితిని, రు. 3,600 ఆదాయం వచ్చే భూమి పరిమితిని విధించడం ద్వారా ఆర్థిక సమస్య తీరగలదన్నారు. ఉపాధ్యాయుల జీతాల్ని పెంచాలన్నారు.

విద్యామంత్రి రేపు చర్చకు జవాబిస్తారు.

కోల్పోయినసంఘీభావాన్ని తిరిగి సాధించాలి

గ్రామాభ్యుదయానికిదే మార్గమని ప్రణాళికా మంత్రి శ్రీ పిడతలరంగారెడ్డి విశదీకరణ

హైదరాబాద్, మార్చి 17

"సమాజ వికాస ఉద్యమము ప్రజల బాధ్యత. తమంతట తామే కార్యక్రమము చేపట్టగలిగిన అవకాశము ప్రజలకు ఇప్పటికి లభించింది. తమ మంచితనాన్ని ఐకమత్యాన్ని, క్రియాశక్తిని, ఆలోచనాశక్తిని నిరూపించుటకు కలిగిన అదును ఇది" అని రాష్ట్ర ప్రణాళికాశాఖ మంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి హైదరాబాదు ఆకాశవాణి కేంద్రముండి నేటి సాయంత్రము ప్రసంగిస్తూ ఉద్బోధించారు.

పరాయివాళ్ళు పాలనము మొదలు తవరకు మనది సంపన్న దేశముగానే ఉండేది. అంతేకాదు. సంస్కృతికి, సామాజిక పురోగతికి, ప్రజల ఐకమత్యానికి మనదేశము పెట్టిందిపేరుగా ఉండేదని మంత్రి శ్రీ రంగారెడ్డి ప్రస్తావించారు. పరాయి పాలన ఫలితముగా సంఘీభావము పూర్తిగా అడుగంటి జాతి పతనానికి దారి తీసిందంటూ ఆయన ఒకడి సంగతి ఒకకి కవసరము లేని నిర్లిప్తస్థితి సంప్రాప్తమైందనీ మన గ్రామాలు ఇందువల్లనే దర్పస్సు పోయి, వికృతముగా తయారైనాయనీ స్వరాజ్యము వచ్చి, మళ్ళీ మనదేశాన్ని సౌష్ఠవముగా నిర్మించుకోవాలనుకుంటున్నాము కనుక మళ్ళీ సంఘీభావాన్ని పెంపొందించుకోవటము అవసరమనీ పేర్కొన్నారు.

ఏదో పైనుంచి ప్రభుత్వాలు, కొంతమంది సంఘ సేవకులు ఇందుకు పూనుకొన్నంత మాత్రాన లాభము లేదు. ప్రజలే ప్రధాన పాత్రధారులవాలి. సామాన్య మానవుడే నాయకపాత్ర ధరించాలి అని ఆయన ఉద్ఘాటించారు. అడులారి గ్రామాల్లో సంచలనము రావిదే అభివృద్ధికి సరియైన పునాదులు పడవు. అందుకే సమాజ వికాస ఉద్యమాన్ని ఆరంభించాము. ఈ ఉద్యమముకూడా 1952 లో బాపూజీ జన్మ దినాన ఆరంభమైంది. గ్రామ సీమలో సంపూర్ణ అభ్యుదయాన్ని సాధించటమే దీని లక్ష్యము అని ఆయన తెలిపారు.

(నిపరి పేజీ చూడుడు)

పంచవర్షప్రణాళికపై పాటలపోటీ

ఆకాశవాణి హైదరాబాదు కేంద్రంచే నిర్వహణ

హైదరాబాదు, మార్చి 17

1960 లో పంచవర్ష ప్రణాళిక ప్రగతి అభివృద్ధి కార్యక్రమాలపాలను గురించి తెలుగులో మూడు ఉత్తమమైన పాటలను రచించిన వారికి ఆకాశవాణి హైదరాబాదు కేంద్రం వారు మూడు బహుమతులను యివ్వనున్నారు. మొదటి బహుమతి విలువ రూ. 100, రెండవ బహుమతి విలువ రూ 50, మూడవ బహుమతి విలువ రూ. 25 ఇద్దరు లేక అంతకు మించిన రచయితల పాటలు సమానార్హత కలిగివున్నవని నిర్ణయించబడితే ఆ బహుమతులు వారందరికీ పంచబడతాయి. పోటీకి వచ్చినపాటలు నిర్ణీత ప్రమాణాలస్థాయిలో లేకపోతే రెండవ లేక మూడవబహుమతి- మొదటి బహుమతియివ్వరు- యివ్వబడతాయి. వచ్చినపాటలలో ఏదీకూడ వుండవలసిన ప్రమాణాలలో లేకపోతే బహుమతులు యివ్వబడవు.

ఈ పోటీలో అందరూ పాల్గొనవచ్చును. పోటికి పంపేపాటలు తమకు తెలిసినంతవరకూ అరచయిత లేక స్వంతపాటలేనని ఒక గెజిటెడు అధికారి నుంచి గాని లేక గ్రామ మున్సబు వద్దనుంచి గాని ఒక ధ్రువపత్రాన్ని పాటలతో జతపరిచివంపాలి.

ఒక్కొక్క పాట పాడటానికి వ్యవధి 5 నిముషాలకంటె ఎక్కువ వుండరాదు. ఆ పాటయొక్క ఇతివృత్తం గాని అందులోని విషయంగాని ఏ వ్యక్తినీ కులాన్నీ మతాన్నీ విమర్శించేదిగా వుండకూడదు.

పోటీకి పాటలు పంపే గడువు తేదీ 1960 ఏప్రిలు 30. పోటీ పాటలను ఆకాశవాణి హైదరాబాదు కేంద్రం డైరెక్టరుకుగాని, ఆకాశవాణి విజయవాడ కేంద్రంలసిస్టెంట్ డైరెక్టరుకుగాని పంపవచ్చును. మూడుప్రతులుపంపాలి.

40లక్షలకుపైగా విలువగల చేనేతవస్త్రం నిలువ

ఆంధ్రచేనేత సహకార సంఘంలో: అసెంబ్లీలో మంత్రి శ్రీ కొండాలక్ష్మణ్ వెల్లడి

హైదరాబాద్, మార్చి 17

విజయవాడలోని ఆంధ్ర చేనేత సహకార సంఘంలో 40 లక్షల 68 వేల రూపాయల విలువగల చేనేత వస్త్రం నిలువ ఉన్నట్లు లఘు పరిశ్రమల మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ నేడు శాసన సభ ప్రశ్నోత్తరాల సమయములో వెల్లడించారు. ఈ వస్త్రం అమ్మకానికి అనుసరించాల్సిన పద్ధతులపై డైరెక్టర్ల బోర్డు ఆలోచిస్తున్నదట.

చేతయారీ కాగితాన్ని ప్రోత్సహించే ఉద్దేశంతోనే ఆంధ్రప్రదేశ్ గెజెటు ప్రచురణలో చేతయారీ కాగితం వాడబడుతున్నదనీ కాగితపు సప్లయిలోని కొన్ని ఇబ్బందుల మూలముగా శాసన సభ చర్చల వివరాలు ప్రచురించేందుకు శుద్ధిచేయబడని ముడి కాగితమే వాడడం జరుగుతున్నదనీ శ్రీ ఎం. నాగిరెడ్డి ప్రశ్నకు భారీ పరిశ్రమల మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి జవాబిస్తూ తెలిపారు.

1958 ఆగస్టు నుండి 1959 మే వరకు ఆంధ్ర ప్రాంతంలో 75 కొత్త బస్సు రూట్లు ప్రారంభించబడ్డాయనీ గుంటూరు జిల్లాలో తొలగింపబడిన నలుగురు ఆపరేటర్లకు, మరో 25 మంది కొత్త ఆపరేటర్లకు పర్మిట్లు మంజూరు చేయబడ్డాయనీ రవాణా శాఖ మంత్రి శ్రీ ఎస్. బి. పి. పట్టాభి రామారావు తెలియజేశారు. కొత్త రూట్లు: కర్నూలు 16, చిత్తూరు 15, కడప 10;

మొత్తం దేశానికి ఒకే విద్యుచ్ఛక్తి జోన్ ఏర్పరచే ఆలోచన లేదని మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజు శ్రీ కాశిరెడ్డి ప్రశ్నకు జవాబుగా చెప్పారు.

నెల్లూరు జిల్లా పొదిలి తాలూకా వడ్డెమాడుగు సమీపంలో మూసీ ప్రాజెక్టు రు. 364000 అంచనా 1958 సెప్టెంబరులో మంజూరైందనీ తిరిగి 5.01 లక్షలకు సవరింపబడిన అంచనా పంపగా అది ప్రభుత్వ పరిశీలనలో ఉందనీ మరో ప్రశ్నకు మంత్రి శ్రీ అల్లూరి సమాధానమిచ్చారు.

రాష్ట్రంలోని అన్ని గ్రామాల్లో వ్యవసాయ ప్రయోజనాలకు విద్యుచ్ఛక్తిని సప్లయిచేసే నిమిత్తం ఋణ సేకరణను ప్రభుత్వం తలపెట్టిందా అన్న ప్రశ్నకు ఆర్థికమంత్రి శ్రీబెజ్జోమ్ నందరెడ్డి లేదని జవాబిచ్చారు. విద్యుచ్ఛక్తి బోర్డు అలా ఋణసేకర

నెహ్రూ రూపములో చౌన్లై కమ్యూనిజమే పాలిస్తున్నదట

శ్రీమాన్ రాజాజీ అభిప్రాయం

కలకత్తా, మార్చి 17

ఈనాడు చౌన్లై నెహ్రూ రూపములో కమ్యూనిజమే పరిపాలిస్తున్నదనీ నెహ్రూ ఇందుకు సుముఖుడు కాకపోయినా పరిస్థితుల ప్రభావానికి లోనై పోయారనీ రాజాజీ యీనాటి కాంగ్రెసు విధానాలన్నీ వెచ్చని ఉన్ని బట్టలు ధరించిన కమ్యూనిజమువంటి వేననీ స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీ సి. ఆర్. రాజగోపాలాచారి ఇక్కడొక బహిరంగసభలో అన్నారు.

తనకు ప్రథమ శత్రువు కమ్యూనిజము, రెండోశత్రువు కాంగ్రెసు అని పేర్కొంటూ రాజాజీ కలకత్తాపట్టణం కమ్యూనిజమంటే విసుగెత్తి పోయిందని తాను చైనాప్రధాని చౌఎన్లైకి తెలుప దలుస్తున్నానన్నారు.

ఏనాటికైనా స్వతంత్రపార్టీ అధికార పక్షముగా కాంగ్రెసు ప్రతిపక్షముగా మారేరోజు రాకపోదని సి. ఆర్. ఆశించారు. కాంగ్రెసుపట్ల తన అభియోగాలు రెండేననీ ఒకటి-పార్టీ పవిత్రత్వము నిలుపబడడము లేదన్నది, రెండు-కాంగ్రెసువారు నిజాయితీ కోల్పోతున్నారన్నది అని ఆయన ప్రస్తావించారు.

ప్రభుత్వోద్యోగులు నిష్కలుషమైన వారే అయితే ఏమి? ఈకాంగ్రెసువారు తమ మేలుకోసమో పార్టీమేలు కోసమో వారిమీద ఒత్తిడులు తెచ్చి వారిని అవినీతి పరుల్ని కావిస్తున్నారని రాజాజీ అన్నారు.

చౌఎన్లై - నెహ్రూ సమావేశం పట్ల లోకసభలో చర్చ

కాంగ్రెసు, కమ్యూనిస్టు పార్టీల సమర్థన, ఇతర పక్షాల ఆక్షేపణ

న్యూఢిల్లీ, మార్చి 17

నిన్న లోకసభలో విదేశ వ్యవహారాల మంత్రిత్వశాఖ డిమాండ్లపై జరిగిన చర్చ సందర్భంగా ఇండియా చైనా ప్రధానుల సమావేశాన్ని గురించి చాలసేపు చర్చ జరిగింది. కాంగ్రెసు కమ్యూనిస్టు సభ్యులు ఉభయ ప్రధానుల సమావేశం జరగాలనీ అది విజయవంతం కావాలనీ అన్నారు. అయితే పి. ఎస్. పి. గణతంత్ర పరిషత్తు సభ్యులు యీ సమావేశ ప్రతిపాదనను వ్యతిరేకించారు.

కాంగ్రెసు సభ్యులు నెహ్రూ అనుసరిస్తున్న చైనా విధానాన్ని బలపరిచి చౌఎన్లైకి విదేశీ ప్రముఖుడుగా సర్వలాంఛనాదికాలూ జరపాలని కోరారు.

కమ్యూనిస్టు పార్టీ ఉపనాయకుడు హీరేన్ ముఖర్జీ ఉభయ ప్రధానుల సమావేశం వల్ల ఉభయ దేశాలకు శాంతి సౌఖ్యాలు చేకూరుతాయన్నారు. శ్రీ సురేంద్రనాథ ద్వివేది (పి. ఎస్. పి.) చైనా దురాక్రమణ ఉపసంహరింపబడకమునుపే చౌఎన్లైని ఆహ్వానించడంపట్ల అసంతృప్తి వెల్లడిస్తూ ఏ ప్రాంతాన్నిగాని చైనాకు ధారాదత్తం చేయబోనని ప్రధాని నెహ్రూ వాగ్దానం ఇవ్వాలన్నారు. చౌఎన్లై ప్రభుత్వాధిపతిగా ఉన్నప్పటికీ భారతీయ ప్రజల అతిథి కాజాలడని శ్రీ ద్వివేదీ అనగా కాంగ్రెసు సభ్యులు విముఖత తెలియబరుస్తూ నినాదాలు చేశారు. శ్రీ సురేంద్ర మహంతి (గణతంత్ర) ప్రధాని నెహ్రూ చౌఎన్లైతో సమావేశం పట్ల వెనుకటి నిర్ణయాన్ని ఎందుకు మార్చుకున్నారో తెలియదంటూ మనం ఒక దురాక్రమణ దారుకు స్వాగత మివ్వబోతామన్న మాట అని ఆక్షేపించారు. మహ్మద్ ఇమాం (స్వ) చౌఎన్లైతో ఒక పరిష్కారానికి వచ్చేముందు ప్రధాని నెహ్రూ అన్ని పక్షాల నాయకుల విశ్వాసాన్ని చూరగొనడం అవసరమని సూచించారు.

టిబెట్ వ్యవహారం, దలైలామా నిధులు గోవా సమస్య, విదేశాల్లో భారతదేశ ప్రచారం మున్నగు అంశాలుకూడా చర్చకు వచ్చాయి.

ఇతిహాసాది శాస్త్రాలలో పరిశోధనలకు స్కాలరు షిప్పులు

న్యూఢిల్లీ, మార్చి 17

1959లో అమలు పరచిన పథకం ప్రకారం ఇతిహాసాది శాస్త్రాల నభ్యసించే వారికి భారత ప్రభుత్వం యిచ్చే స్కాలరు షిప్పులకుగాను 1959వ సంవత్సరానికి అభ్యర్థుల నిర్ణాయక సంఘం సిఫార్సులపై 29 మంది అభ్యర్థులను ఎంచుకోవడమైనదని కేంద్ర విద్యామంత్రిత్వశాఖవారు తెలియ చేశారు. ఆ 29 మందిలోనూ యీ క్రింది వారున్నారు: శ్రీ కె. యస్. కేశవ మూర్తిరావు (ఆర్థికశాస్త్రం), శ్రీ అన్నావజ్ల చంద్రమౌళి (ఆర్థిక శాస్త్రం), శ్రీ యం. యస్. కాంతారావు (ఆర్థిక శాస్త్రం), శ్రీ టి. సదానందరావు (మనస్తత్వ శాస్త్రం).

విరోధి నామ సం॥ ఫాల్గుణ బహు పక్షి రా 3-32 అనూరాధ రా 2.57 ఉ వ 8-12 మొ: 9-42 వరకు (శాలివాహన శకము: 28-12-1881) 1960 మార్చి 18 శుక్రవారము

"సత్యము సత్యంబును సత్కార్య జ్ఞానమును భక్తి తాత్పర్యము గాంభీర్యము గలిగిన గురు కులవర్య! కులంబుల సిరికి వాడుకుడగున్".

-భారతము (శాంతి).

గోలకొండపత్రిక

ఫోన్. నెం. 3280

1960 మార్చి 18 శుక్రవారము

ఆంధ్ర ప్రదేశ్‌లో పరిశ్రమలు

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రము పారిశ్రామికముగా చాల వెనుకబడి యున్నదను సత్యము నిర్వివాదాస్పదమైనది. మొదటి రెండు పంచవర్ష ప్రణాళికలలో యీనాటి వరకు చెప్పదగిన భారీ పరిశ్రమలు యేమియును యీ రాష్ట్రమున నెలకొల్పబడలేదు. నిరుద్యోగముగూడ అన్నివర్గాలలోను యీ రాష్ట్రమునందు అతిప్రబలముగా వ్యాపించియున్నది. అందుచేత యీ రాష్ట్రమును పారిశ్రామికముగా అభివృద్ధి చేయవలసిన ఆవశ్యకత యెంతయో కలదు. ఈ సత్యము యీ వారము ఆంధ్రప్రదేశ్ శాసన సభలో పరిశ్రమలశాఖ పద్దుమీద జరిగిన చర్చ సందర్భమున మాట్లాడిన సభ్యులు ఉద్ఘాటించియున్నారు.

వ్యవసాయముతో పాటు పరిశ్రమలను యీ రాష్ట్రములో సరిసమానముగా అభివృద్ధిగా పించవలసి యుండును. రాష్ట్రాభ్యుదయము యీ అభివృద్ధి యొక్క విజయముమీద ఆధారపడియున్నది. పొరుగునున్న రాష్ట్రాలతో పోల్చినప్పుడు, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి పారిశ్రామిక రంగములో కేంద్రమునుండి తగున్యాయము జరుగలేదని చెప్పక తప్పదు- స్వయముగా పరిశ్రమల మంత్రిగారు తమ ప్రసంగములో చౌకగా విద్యుచ్ఛక్తి లభించవలసిన ఆవశ్యకతను గూర్చి ప్రత్యేకముగా ప్రస్తావించియున్నారు. రాష్ట్ర అవసరాలకు తగినంత విద్యుచ్ఛక్తిని పొందు అవకాశాలు మనకు సమృద్ధిగా కలవు. మనకు జలవిద్యుత్ పుష్కలముగా లభించు అవకాశాలు ఉన్నవి వీనిని పూర్తిగా వినియోగించుకొనుటకై ప్రయత్నము చేయవలసియుండును. ఈ విషయమై రాష్ట్ర ఎలెక్ట్రిసిటీ బోర్డుకు వ్రాసినట్లు పరిశ్రమల మంత్రిగారు తెలియజేసినారు. మన పొరుగు రాష్ట్రమైన మైసూరులో చౌకగా విద్యుచ్ఛక్తి లభించుచున్నది. ఈ చౌక విద్యుచ్ఛక్తి వలన ఆ రాష్ట్రములో పరిశ్రమలు బాగుగా అభివృద్ధి చెందినవి. మైసూరులో జరిగిన కృషి మనకు మార్గదర్శకము కావలసియున్నది. ఈ విధముగా పరిశ్రమల స్థాపనకును, వ్యాప్తికిని కావలసిన సదుపాయాలను గావించినచో, మన రాష్ట్రము ప్రశంసనీయమైన అభివృద్ధి చేయగలదని ఆశించవచ్చును.

...—

ఢిల్లీలో మద్యపాన విధానాలు

విదేశీరాయబారకార్యాలయాలు త్రాగుడు కేంద్రాలా?

కొత్తఢిల్లీ, మార్చి 17

ఢిల్లీలో పూర్తిగా మద్యనిషేధాన్ని అమలుజరిపే ఉద్దేశం లేదనీనిన్న లోకసభలో హోంమంత్రి పండితపంత్ తెలిపారు.

ప్రశ్నోత్తరాలసమయంలో మరొకరు రాష్ట్రప్రభుత్వ రాజధానుల్లోకూడ ఢిల్లీలో వలెనే మద్యనిషేధ నిబంధనలను అమలు పరచాల్సిందిగా ఆదేశించారా అన్న ప్రశ్నకాయన లేదని జవాబిచ్చారు. (ఢిల్లీలో వారానికి రెండుసార్లు మద్యనిషేధం ఉంటుంది, తరువాత బహిరంగ ప్రదేశాల్లో త్రాగడంపై నిషేధముంది.) ఢిల్లీలో యీమధ్య ప్రపంచ వ్యవసాయ ప్రదర్శనం మూలాన పలువురు విదేశీయులు వచ్చి పోనున్నందున నీరు వంటి కొద్దిపాటి మత్తుపానీయాల వాడకం ఎక్కువైందనీ అన్నారు.

ఘాటైన పానీయాలు త్రాగేవారికి ఢిల్లీలోని విదేశీ రాయబార కార్యాలయ ప్రదేశాలు చాల పవిత్ర ప్రదేశాలుగా ఉంటున్నాయనికూడా మరో ప్రశ్నకు హోంమంత్రి అన్నారు.

బ్రహ్మపుత్రా నదిపై డాములు

నిర్మాణానికి తూర్పుపాకిస్తాన్ ప్రభుత్వ సంకల్పం

ఢాకా, మార్చి 17

రు. నూరుకోట్లతో బ్రహ్మపుత్రా నదిపై పాకిస్తాన్ ప్రభుత్వం డామును నిర్మింపదలుస్తున్నది. ఈ స్కీము పాకిస్తాన్ రెండవ ప్రణాళికలో చేర్చబడగలదు. తూర్పు పాకిస్తాన్ జల విద్యుచ్ఛక్తి అభివృద్ధి బోర్డు ఈ ప్రాజెక్టును గూర్చి సర్వే జరుపుటకు ఒక ఇంజనీరింగ్ సంస్థను కోరినది. మైమన్‌సింగ్ ప్రాంతంలో రెండుస్థలాలలో ఈనదిపై డాములు నిర్మించబడగలవు. 60 వేల కిలో వాట్ల విద్యుచ్ఛక్తిగూడ ఉత్పత్తి చేయబడగలదు. ఈ ప్రాజెక్టునిర్మాణం పది సంవత్సరాల్లో పూర్తిచేయబడుతుంది 20 లక్షల ఎకరాలకు నీరు సరఫరా చేయగలదు.

.....

ఆంధ్ర సారస్వత పరిషత్తు సర్వసభ్య సమావేశం

నియమావళి సవరణకై కమిటీ ఏర్పాటు

హైద్రాబాద్, మార్చి 17

గత బుధవారంనాడు ఆంధ్రసారస్వత పరిషత్తు సర్వసభ్య సమావేశం జరిగింది. పరిషత్తు అధ్యక్షులు శ్రీ నరోత్తమరెడ్డి ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు. పరిషత్తు యొక్క వివిధ శాఖల ప్రతినిధులు పలువురు దీనికి హాజరయినారు. శ్రీ నరోత్తమరెడ్డి పరిషత్తు కార్యకలాపాలను సమీక్షిస్తూ భవిష్యత్తులో అది చేపట్టనున్న కార్యక్రమాన్ని వివరించారు పుస్తక ప్రచురణ పరిశీలన నిర్వహణతోపాటు ఒకరీసర్చిఫ్రాంచిగూడా ఏర్పాటుచేయబడగలదన్నారు, కార్యదర్శి గడియారం రామకృష్ణశర్మ నివేదికను వార్షికఅకౌంట్లను సమావేశానికి అందచేశారు. ఇంకా ఉపాధ్యక్షులు దేవులపల్లి రామానుజరావు, ఆదిరాజు వీరభద్రరావు దివాకర్ల వెంకటావధాని కప్పగంతుల లక్ష్మణశాస్త్రి పల్లా దుర్గయ్య గుండవరపు హనుమంతరావు తదితరులు ప్రసంగించారు.

ఏప్రిల్ నెలలో పరిషత్తు ఆడిటోరియం నిర్మాణాన్ని ప్రారంభించాలని తీర్మానించబడినది. పరిషత్తు నియమావళికి తగు సవరణల ప్రతిపాదించడానికి శ్రీ దేవులపల్లిరామానుజరావుకన్వీనరుగా ఒక కమిటి ఏర్పరచబడినది.

చైనా ప్రధానితో జరిపే సంప్రదింపులు

తీరుతెన్నులు ఎలాఉంటాయో చెప్పలేనని ప్రధాని నెహ్రూ

న్యూఢిల్లీ, మార్చి 17

భారత విదేశాంగ విధానానికి సంబంధించినంత వరకు మన సరిహద్దుల్లోకి చైనా చొచ్చుకొని రావడం ప్రధాన సమస్యగానే తయారైందని ప్రధాని నెహ్రూ నేడు లోకసభలో అన్నారు.

విదేశాంగ వ్యవహారాల మంత్రాంగపు డిమాండ్లపై జరిగిన చర్చకు సమాధానమిస్తూ చైనా ప్రధానితో తాము ముందు జరుపబోయే సంప్రదింపుల వైనాన్ని వివరించడం సాధ్యము కానిదని అవాంఛనీయమని తెలిపారు నెహ్రూ.

క్రితంకన్నా ఇప్పుడు శిఖరాగ్ర సమావేశం విజయవంతంగా జరుగడానికి ఎక్కువ అవకాశాలున్నాయన్నారు. ఐతే ఈ మధ్య జరిగిన కొన్ని సంఘటనలు కొంత నష్టకారిగా ఉన్నాయని సూచించారు. ఐతే ఆ సంఘటనలేమిటో వివరించలేదు. శాంతిశక్తుల బలం ఈ నాడు అధికంగా ఉన్నదని కొందరు మాత్రం ఇంకా ద్వితీయ సంగ్రామకాలపు భావాలనే కలిగిఉండి నేటి అణుబాంబులుమరియు జెట్ విమానాల ప్రాధాన్యాన్ని విస్మరిస్తున్నారని అన్నారు.

ఆఫ్రికాప్రజ జాగరితమై ఆ ఖండంలో ఒక్కొక్క రాజ్యం స్వాతంత్ర్యాన్ని పొందుతుండటంతో దక్షిణాఫ్రికా ప్రభుత్వం అవలంబిస్తున్న జాతి విద్వేష విధానం విష పరిణామాలకు దారితీయగలదని ప్రధాని నెహ్రూ హెచ్చరించారు. ఆఫ్రికా ఖండంలో స్వతంత్రం పొందుతున్న రాజ్యాలు ఈ జాతి విద్వేషమును అవమానంగా భావిస్తున్నాయని తెలిపారు. పాండిచెరి కోర్టులపై అపీళ్ళు ప్యారిస్‌లోని న్యాయస్థానాలు విచారిస్తుండటాన్ని గూర్చి చట్టబద్ధంగా అవి మనకు మార్పిడిచేయబడేలోగానే ఈ విధానానికి స్వస్తి చెప్పించి సుప్రీంకోర్టును రంగంలోనికి సుకోరావచ్చునని అన్నారు.

సాంస్కృతిక రచనల ద్వితీయ పోటీ

న్యూఢిల్లీ, మార్చి 17

కేంద్ర సమాజాభివృద్ధి- సహకార మంత్రిత్వశాఖ, విద్యాశాఖ సహకారంతో, సంస్కృతీ సాహిత్య పథకం క్రింద ఉత్తమరచనలకు రెండవసారి పోటీ జరపటానికి నిశ్చయించింది.

ఈదిగువ ఉదహరించిన విషయాలపైగల ఉత్తమ వ్రాతప్రతులు ముద్రిత గ్రంథాలు రచించిన భారతీయ రచయితలకు ఒక్కొక్కటి రూ. 1000 లు గల 11 బహుమతులు ఇవ్వబడుతాయి. 1. కథలరూపంలో వేదాంతం, 2. భారత దాస్యమీమాంస క్రీడలు, 3. తిండితోనే కాదు [నాట్ బై బ్రెడ్ ఎలోన్] 4. భారతదేశంలో జానపదకళలు, 5. పంచాయతులు- రెండు భాగాలు, 6. మనసంస్కృతీ సంప్రదాయం, 7. భారతదేశంలో వృక్షాలు, 8. భారతదేశం లోపుష్పములు, 9. భారతదేశ పక్షులు 10. మూడు ప్రధానసంస్థలు [పంచాయతీ, సహకార సంఘమూ, పాఠశాల] 11. సహకార సంఘంలో చేరి సహాయం చేయి.

ఒక్కొక్కభాగానికి ఒక్కొక్క బహుమతి విడివిడిగా వుంటుంది. ముద్రిత గ్రంథాలు, వ్రాతప్రతులు భారతీయ భాషలలోని యేభాషలోనయినా వుండవచ్చు. స్వతంత్ర రచనలు మాత్రమే స్వీకరించబడుతాయి. వ్రాతప్రతులు 80 పేజీలుగానిలేక ఫుల్‌స్కేపుగా 20000 మాటలుగాని వుండాలి. అంతకుముందే ప్రచురించినదైతే డెమి-ఆక్టావో సైజులో 16 పాయింటుపైపుకు తగ్గకుండా వుండి ఉండాలి.

పుస్తకాలు అనవసరమైన కోట లొమ్ములతో సమకూరివుండాలి. వ్రాతప్రతులవిషయంలో, చేర్పు దలుచుకున్న బొమ్మలు పరిశీలన కోసం సన్నయి చేయాలి. ప్రతిముద్రిత పుస్తకం వ్రాతప్రతినాలుగు కాపీలు పంపాలి. దీనితో పాటే ఈరచనను ఆంగ్లంలోకి అనువాదం జేసిన నాలుగుకాపీలు కూడ తప్పకుండాపంపాలి. కాస్టిరైటు విషయములో రచయితకి ముద్రాపకుడుకి కేంద్ర ప్రభుత్వానికి మధ్య ఒప్పందం కుదిరితేనే రచయితకు బహుమతి సొమ్ము చెల్లించబడుతుంది.

ఒక్కొక్క రచనతోపాటు, రచయిత నేరుగాపంపితే రూ. 3ల చలానా లేక ముద్రాపకుడు పంపితే రు. 5 ల చలానాపొందుపరచాలి.

ముద్రిత గ్రంథాలు, వ్రాతప్రతులు రెజిస్టరీ చలానా పోస్టల్ ఆర్డరుతో పాటు 31-3-1960 తేదీనాటికి లేక అంతకు ముందుగాని స్పెషల్ ఆఫీసర్ (లిటరేచర్) యస్ డబ్ల్యు-2 సెక్షన్, మినిస్ట్రీ ఆఫ్ ఎడ్యుకేషన్. రూమ్ నెం, పి0, 1 బ్లాక్, కొత్తఢిల్లీ చిరునామాకు పంపాలి.

జాతీయ సైనిక విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ శిబిరాలు

న్యూఢిల్లీ, మార్చి 17

జాతీయ సైనికవిద్యార్థుల ప్రధాన సంఘానికి సంబంధించిన ఈ వేసవిలో 9 ప్రత్యేక శిక్షణశిబిరాలను ఏర్పాటుచేస్తున్నారు. సీనియరు డివిజనుకుచెందిన సైనిక విద్యార్థులకు ఉన్నత నాయకత్వంలో శిక్షణ యిస్తారు. ఆశిబిరాలు కొడైకెనాల్, రాణీఖేత్, గుల్మార్గు, డల్హౌసీ, మౌంట్ అబూ, షిల్లాంగ్, మైసూరు, డార్జిలింగులలో ఏర్పాటు చేస్తారు.

శాసనసభాధ్యక్ష వర్గం

హైద్రాబాద్, మార్చి 17

శాసనసభాధ్యక్ష వర్గంలో సభ్యులుగా శ్రీ మతి టి. లక్ష్మీకాంతమ్మ (కాం), శ్రీ పి. సత్యనారాయణ (సి. డి. ఎఫ్), శ్రీ పి. రాజగోపాలనాయుడు (స్వతంత్ర), శ్రీ పి. నరసింగరావు (కాం) లను స్పీకర్ నామినేట్ చేశారు.

డిప్యూటీ స్పీకర్ గా శ్రీమతి సదాలక్ష్మి ఎన్నికైన విషయం పాఠకులకు తెలిసిందే.

విద్యాశాఖ అసిస్టెంటు సెక్రటరీ శ్రీ బి. నాగసత్యం భార్య 16 వ తేదీన 40 వ యేట స్వర్గస్థురాలైంది.

ఆమెకు ఇద్దరు కుమార్తెలు, ఇద్దరు కుమారులు కలరు. పలువురు అధికారులు, స్నేహితులు అంత్యక్రియలకు హాజరయ్యారు.

హైద్రాబాద్‌లో మార్చి 23న

జరుగవలసిఉన్న అఖిల భారత న్యాయాధీశుల ఉద్యోగుల ఫెడరేషన్ 11 వ మహాసభ ఏప్రిల్ 3 వ వారానికి వాయిదా వేయబడింది.

ఈ వర్షాకాలంలోగా కురుస్తున్న సి.ఐ.బి. ఇండ్లమరమ్మతు

అసెంబ్లీలో మంత్రి శ్రీ సుబ్బారెడ్డి వాగ్దానం

హైద్రాబాద్, మార్చి 17

ఖైర్తాబాద్, మల్లేపల్లి ప్రాంతాల్లో గల రెండు-మూడు గదుల స్వల్పాదాయ వర్గాలవారి గృహాలు వానలు కురిస్తే లోపలికి వాననీరు ఇంకి కురుస్తున్న మాట నిజమేననీ గతమూడేళ్ళుగా యీ యిళ్ళు కురుస్తున్నాయని ప్రభుత్వానికి దరఖాస్తులు చేరాయనీ నేడు శాసనసభలో గృహ నిర్మాణశాఖా మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి అంగీకరించారు.

ఈ ఇండ్లపైగల కప్పులు రీ ఇన్‌ఫోర్స్‌డ్ కాంక్రీటు సిమెంటుతో తయారు చేయబడినవే.

శ్రీ శేషాద్రి వేసిన స్వల్ప వ్యవధి ప్రశ్నకు మంత్రి యీ జవాబిస్తూ మరమ్మతుల నమూనాల వివరాలనుగూర్చి ఇంజనీరింగ్ రిసెర్చి లేబరేటరీ నివేదిక ఇంకా అందలేదనీ మరమ్మతులు వచ్చే వర్షాకాలంలోగా జరుపబడుతాయనీ ప్రకటించారు.

మాసాబ్‌ట్యాంక్ క్రింది భూములు

మాసాబ్‌ట్యాంక్ క్రిందగల భూములను సేద్యం చేసుకుంటున్న మాజీసైనికులకు పట్టాహక్కులు మంజూరుచేసే విషయం రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించలేదని ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య శ్రీ వాసుదేవనాయక్ ప్రశ్నకు జవాబిస్తూ అన్నారు. మాజీ హైద్రాబాద్ కంటోన్మెంటు ప్రాంతంలో రాష్ట్రఅధీనం క్రిందికి విడుదలచేసే భూమి ఎంత ఉంటుందో కేంద్రంనుండి వివరాలుతెలిసిన తర్వాత యీ విషయం ఆలోచింపబడుతుందని ఆయన చెప్పారు.

ఎగువ సీలేరు పథకానికి కెనడా సహాయం

ఎగువ సీలేరు పథకం పూర్తి చేయడానికి ప్లాంటు ఇతర పరికరాలనప్పుయిరూపంలో కెనడానుండి సహాయం లభించే అవకాశం కనిపిస్తున్నట్లు నేడు శాసనసభలో శ్రీ శేషాద్రివేసిన స్వల్ప వ్యవధి ప్రశ్నకు జవాబుగా పి. డబ్ల్యు. డి. మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు తెలిపారు. నల్గురు కెనడా నిపుణులు ప్రాజెక్టు స్థలాన్ని పరిశీలించేందుకు మార్చి 8న హైదరాబాదు వచ్చారు. రాష్ట్రప్రభుత్వానికి నివేదిక అందజేయబడనీ కేంద్రమే వారి పర్యటనకు ప్రోత్సాహం చేసినందున కేంద్ర జల విద్యుత్కమీషన్‌కు నివేదికను వారు అందజేయవచ్చునని మంత్రి అన్నారు. ఈ నిపుణులు మాచ్‌ఖండ్, ఎగువ దిగువ సీలేరుప్రాజెక్టులు పరిశీలించారు. శ్రీశైలం ప్రాజెక్టు ప్రాంతానికి వారు వెళ్ళే అవకాశంలేదని మంత్రి తెలిపారు.

—

బొగ్గుగని కప్పు కూలి ఒకని మృతి

కొత్తగూడెం, మార్చి 17

సింగరేణి బొగ్గుగనులకు చెందిన రుద్రంపూర్ డివిజన్‌లోని ఒకగనిమీది కప్పుకూలినప్రమాదంలో ఒక కోల్ పెల్లర్ మరణించాడు, మరో నల్గురు గాయపడినారు. ఈ ప్రమాదం గత రాత్రి సంభవించింది.

—

గూడూరులో మే ఆఖరు వారంలో నాటికల పోటీలు

గూడూరు, మార్చి 17

స్థానిక సంస్కృతీ సమ్మేళనం పర్యవసభ్య సమావేశము ఈ నెల మొదటి వారంలో శ్రీ సి. వి. కృష్ణయ్య అధ్యక్షత జరిగింది శ్రీ యిడ్డుగంటి సురేంద్రనాథ్ జెనర్జీ అధ్యక్షులుగను శ్రీ డి. వి. సుబ్బయ్యగారు ప్రధాన కార్యదర్శిగా నూతన కార్యవర్గము స్టీరింగు కమిటీ చైర్మన్‌గా శ్రీ పి. కోటారెడ్డి, కన్వీనరుగా శ్రీ పి. సి. రెడ్డి యెన్నుకోబడ్డారు.

ఈసంవత్సరంఆంధ్రప్రదేశు మద్రాసు నగరాలకు పరిమితంగా నాటకములు, నాటికలు, ఏకపాత్రాభినయములకు మాత్రం పోటీలు మేనెల 4 వ వారములో జరుపనిశ్చయించబడింది. ప్రవేశరుసుములు నాటకమునకు 6రు. నాటికలకు 4రు. ఏకపాత్రాభినయములకు 4 రు లు దరఖాస్తులు ప్రవేశరుసుముతోపాటు 20 - 4 - 60 తేదీలోగా కార్యదర్శికి అందచేయాలి. నాటకముల పరిశీలనా ఫలితములు మే 5 వ తేదీలోగా ప్రకటించబడతాయి.

నగర వార్తలు

ఓటర్ల జాబితాల పునఃపరిశీలన

1959 డిసెంబరు 29 న వెలువడిన పత్రికా ప్రకటనలో, కొన్నిప్రాంతాల ప్రాథమిక ఓటర్ల జాబితాలు 1-3-1960 వ తేదీన ప్రకటించబడుతాయనీ, ఆ జాబితాలో పేర్లు లేనివారి క్లెయిములు, అభ్యంతరాలు 31-3-60వ తేదీవరకు స్వీకరించబడుతాయనీ ప్రజలకు తెలియజేయబడింది. ఆప్రకారమే పూర్తిగా పునః పరిశీలన జేయకుండా వున్న అన్ని అసెంబ్లీనియోజక వర్గాల జాబితాలు 1-3-1960 న ప్రకటించబడినాయి.

అందుచేత జాబితాలో చేరటానికి అర్హులైన వారందరూ 1960 ప్రాథమిక ఓటర్ల జాబితాలో తమపేర్లు చేరినట్లు దృఢపరచుకోవలసిందిగా కోరబడుతున్నది. జాబితాలో చేర్చనిఎడల జాబితాల రిజిస్ట్రేషన్ ఆఫీసర్లు - (తాసీల్దార్లు, డిప్యూటీ తాసీల్దార్‌లు, హైద్రాబాదుపురపాలకసంఘడిప్యూటీ కమిషనరు, సికింద్రాబాద్ పురపాలక సంఘ అసిస్టెంటు కమిషనరు-) దగ్గర నుండి నాలుగో ఫారమ్ దరఖాస్తులు ఉచితంగా పొంది క్లెయిములు గడువులోగా పెట్టి, 1960 తుదిఎన్నికల జాబితాలో తమ పేర్లు చేరినట్లు చూసుకోవలసిందిగా కూడ కోరబడుతున్నది. నాలుగోఫారమ్ క్లెయిమ్ దరఖాస్తులు ఐదో ఫారమ్ అభ్యంతర పిటీషనులు యీ దిగువ ఆఫీసర్‌లకు అందజేయవచ్చు. 1. గ్రామాధికారులు, 2. రివెన్యూ ఇనస్పెక్టర్లు, 3. పంచాయతీ ఎక్జిక్యూటివ్ ఆఫీసర్లు, 4. పురపాలక సంఘాల కమిషనర్లు, 5. తాసీల్దార్‌లు డిప్యూటీ తాసీల్దార్లు. పరిశీలనాధికారులకు - ఆర్. డి. ఓ. లు, జంటనగరాల విషయంలో రెండుపురపాలక సంఘాల కమిషనర్‌లు)- రిజిష్టరు పోస్టు ద్వారానయినా పంపవచ్చు.

తిరుపతి వేంకటకవుల వర్ధంత్యుత్సవాలు

శ్రీకృష్ణదేవరాయాంధ్రభాషానిలయములో తిరుపతి వెంకటకవుల వర్ధంత్యుత్సవములు యీనెల 20, 21, 22 తేదీల్లో జరుపబడుతాయి.

20 వ తేదీ ఆదివారం ఉదయము 9.30 కు సభలను పద్మభూషణ శ్రీ మాడపాటి హనుమంతరావు ప్రారంభిస్తారు. సభలకు శ్రీ దేవులపల్లికృష్ణశాస్త్రి అధ్యక్షత వహిస్తారు. శ్రీ విశ్వనాథ సత్యనారాయణ తిరుపతివెంకటకవుల నాటకములను గూర్చి ప్రసంగిస్తారు. ఆ సాయంత్రం 5-30 లకు శ్రీ దివాకర్ల వెంకటావధాని తిరుపతి వెంకటకవుల పద్యకావ్యములను గూర్చి ప్రసంగిస్తారు. మరునాడు సాయంత్రం 6-30 కు శ్రీ కాటూరి వెంకటేశ్వరరావు, తిరుపతి వెంకటకవుల జీవిత విశేషములను వివరిస్తారు. మంగళవారం సాయంత్రం 6-30 కు శ్రీ దీపాల పిచ్చయ్యశాస్త్రి తిరుపతి వెంకటకవుల చాటువులు, అవధానములు, గద్యరచనలనుగూర్చి మాట్లాడుతారు.

చిన్మయయజ్ఞకమిటీవారి వేదాద్రి యాత్ర

కృష్ణా జిల్లాలోని వేదాద్రిక్షేత్రానికి మార్చి 21 న హైద్రాబాద్ నుండి చిన్మయ యజ్ఞకమిటీవారు నిర్వహించనున్న యాత్ర సందర్భంగా వినియోగమయ్యే ఆర్. టి. సి. బస్సుల నుండి ప్రయాణికులు - సరుకులపన్ను చట్టం మేరకు పన్ను వసూలు చేయరాదని రాష్ట్ర గవర్నర్ శ్రీ భీమసేనసచార్ ఉత్తర్వు చేశారు. ఇలాగే ఢిల్లీలోని అఖిలభారత జాతీయ ప్రదర్శనంలో పాల్గొనే శకటాలకు, మదనపల్లి శానిటోరియం క్రింద క్షయ వ్యాధి సర్వే నిమిత్తం ప్రపంచారోగ్య సంస్థవారు ఇచ్చిన డాడ్జ్‌పవర్ వాగన్ ఎ. పి. సి. 1637, లాండ్‌రోవర్ ఎ. పి. సి. 1638 లకుకూడా పన్నుమినహాయించబడింది.

దుకాణదారులకు జరిమానా

దుకాణాలు, వ్యాపారసంస్థలచట్టం క్రింద హైద్రాబాదు చట్టాబజార్ క్రిమినల్ కోర్టులోని 6 వ సిటీమాజిస్ట్రేటు దిగువ దుకాణదారులకు జరిమానా విధించారు:

శ్రీ అచ్యుత నాయక్, గణేష్ విలాస్ యజమాని కాచిగూడ రోడ్డు, జరిమానా రు. 30 లు; శ్రీ హస్తిమల్ కిరాణాషాపు యజమాని, తుల్జాభవన్ రోడ్డు, జరిమానా రూ. 50 లు; శ్రీ బి. వి. వర్మ, కాలీ టైలర్స్ యజమాని, కమల్ మంజిల్, హైదర్‌గూడ, జరిమానా రు. 20 లు.

"అమెరికా జీవనం" ప్రదర్శన పొడిగింపు

నగరంలోని ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో ఏర్పాటు చేయబడిన "అమెరికా జీవనం" ప్రదర్శనం మార్చి 20 వ తేదీ వరకు పొడిగించబడింది. ఈ ప్రదర్శనం నగరంలో యీనెల 6వ తేదీనప్రారంభమైంది. 16వ తేదీన యీప్రదర్శనాన్ని ఉపముఖ్యమంత్రి శ్రీ కొండా వెంకట రంగారెడ్డి సందర్శించారు. ఆయనకు హైద్రాబాద్‌లోని అమెరికా సమాచార గ్రంథాలయాధికారి రాబర్ట్ జాఫీ స్వాగతమిచ్చారు.

మహిళా మండలి స్థాపన

నవాబుపేట, మార్చి 17

నవాబుపేటలో మహిళలంతా ఈ నెల 5వ తేదిన సమావేశమై మహిళా మండలిని స్థాపించుకొన్నారు. కుమారి జి. రత్నమాల ప్రారంభోత్సవము చేశారు. శ్రీ ఎ. వెంకటరాజయ్య (బి ఎల్. డబ్ల్యు) డా॥ బి. జనార్దనాచార్య, బి॥ వెంకటాచార్య దేశసేవలో మహిళలకు గల పాత్రను గురించి ఉపన్యసించిరి. సమావేశములో జిల్లాకు తరఫునుండి తగినసహాయమును పొందుటకు తీర్మానించబడింది. ఆంబర్ చర్ఖా, కుట్టుపనులు, అల్లికలు, పోతలు, విద్యాభ్యాసము మొదలగు కార్యక్రమములను త్వరలో చేపట్టుటకు మహిళలందరు కృషిచేయగలమని తెలిపారు.

—

సర్వోదయ పద యాత్రా దళానికి సిద్దిపేటలో స్వాగతం

సిద్దిపేట, మార్చి 16

పోచంపల్లినుండి భూక్రాంతి చిహ్నముగా పోచంపల్లినుండి మట్టిని తీసుకొని పదయాత్ర చేస్తూన్న 8 మంది కార్యకర్తల దళం సిద్దిపేట చేరుకున్నప్పుడు గత వారంలో స్వాగతం ఇవ్వబడింది. ఈ దళానికి తాలూకా కాంగ్రెస్ కార్యాలయములో వసతి కల్పించారు. ఈ సందర్భముగా స్థానిక బేసిక్ ట్రేనింగ్ స్కూలు, విద్యార్థుల సమావేశం జరుపబడెను. అందులో శ

రేడియో కార్యక్రమం

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలోసై)

1960 మార్చి 19 శనివారం

ఉ॥ 6-30 సుప్రభాత్ (రి), కార్యక్రమ వివరణ 6-40 భక్తిరంజని 7-00 తె-వా, 7-15 విజయవాడవలె, 7-45 సంగీత శిక్షణ, 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 బాలానందం చిన్న పిల్లల కార్యక్రమము రారండోయ్ వెంపుడు కుక్క నాటిక ఉదతపిల్ల పాట మీ పకపకలు, 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము, ఫ్యాక్టరీ కేంటీనులో హాస్య రూపకము వార్తావాహిని సినీగీతి (రి), 1-00 వనితావాణి (విజయవాడనుండి రిలే), 1-30లలిత్ సంగీత్, 1-50 తె.వా, 2-00 వయొలిన్: నిలయవిద్వాంసుడు, 2-10ఉ-వా, 2-20బొమ్మరిల్లు (విజయవాడనుండి రిలే), 3-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15'నగరవాణి' సమూహములో మనిషి: కళాకారుడు రూపకము లలిత సంగీతం, 7-00 తె-వా, 7-15 ఉర్దూ పద్యపఠనము ఘాజా అహ్మద్, 7-30 విజయవాడ వలె, 7-40 కితాబోంకీబాతేం సమీక్ష (ఉర్దూ), 7-50 శ్రోతల ఉత్తరాలకు జవాబులు, 8-00 ప్రజాకవి: కబీర్ డా॥ ఐ. ఎన్. టోపా ఆంగ్లప్రసంగం, 8-15 రవిశంకర్ :సితార్ (ఎ.రి), 8-30 ఢిల్లీనుండి రిలే, 8-40 విరామ సంగీతం (రి),9-00ఆం-వా, 9-15ఉ-వా. 9-30 అఖిలభారత సంగీత కార్యక్రమము ఆంధ్రదేశపు సంగీతము (ఢిల్లీనుండి రిలే) 11-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైద్రాబాదు-బి

42.02 మీ (7140 కిలోసై)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె 9-00 ప్రసార సమాప్తి.

30.96 మీ (9720 కిలోసై)

మ॥ 12-30 హైదరాబాద్ ఎ వలె 2-00 వయొలిన్: నిలయవిద్వాంసుడు 2-20 హైదరాబాద్ ఎ వలె, 3-00 వాతావరణసూచన, ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 6-00 హైదరాబాద్ ఎ వలె 6-15గ్రామస్థుల కార్యక్రమము యువ్య శృంగుడు బ్రకళ మార్కెట్ సమీక్ష ప్రకటనలు, ధరలు, వాతావరణము, 7-00 తె-వా. 7-15 గ్రామస్థుల కార్యక్రమము అభ్యుదయగేయం, విశేషాలేమిటి?చేయంగల విన్నవములు, 7-30 హైదరాబాదు ఎ వలె, 7-40 లలిత్ సంగీత్, 7-50 హైదరాబాదు ఎ వలె, 9-15 మా యింట్లో వయోజనులు, నియోజకులు రూపకము, 9-30 హైదరాబాదు ఎ వలె, 11-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయం, 6-35 వాద్య సంగీతం, 6-40 భక్తిరంజని, 7-00 తె-వా, 7-15 ఎమ్. సత్యవతి, 7-45 సంగీత శిక్షణ, 8-00 ఆం-వా, 8-15 హిం.వా, 8-30ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము, 1-00 వనితావాణి, 1-30ఎమ్. సత్యవతి, 1-50తె-వా, 2-00 పిల్లలకు సంగీతశిక్షణ, 2-20 బొమ్మరిల్లు, 3-00 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తె. వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30హిందీ సాహిత్య పరిచయము పరమానంద సాగర్ ప్రసంగము యు. ఎస్. రామకృష్ణయ్య, 7-40శ్రీరంగము గోపాలరత్నం, టి. కేశవులు: వయొలిన్, వై. సోమన్న: మృదంగం, 8-30 (ఢిల్లీ నుండి రిలే), 8-40 శ్రీరంగం గోపాలరత్నం, 9-00 ఆం-వా, 9-15 హైదరాబాద్ వలె, 9-30 అఖిలభారత సంగీత కార్యక్రమము ఆంధ్రదేశపు సంగీతము (ఢిల్లీనుండి రిలే), 11-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

రు. 1500/- ఉచితము

అమృత్‌సర్‌లో తు॥ బంగారము రు. 2-50.

యీ బంగారము సూదంటురాయిపై గీచి చూచిన అసలైన బంగారు గీట్లు చూపించును. దీనితో అన్ని విధములైన నగలు తయారు చేయవచ్చును. ఎంతో అనుభవముగల నగల వ్యాపారులు సయితము మామూలు బంగారమునకు దీనికి భేదము కనిపెట్ట లేరు. యీ బంగారము ప్రఖ్యాతికి వచ్చుటకు గాను ప్రస్తుతము దీని వెల తులమునకు రు. 2-50 నిర్ణయించబడినది. పోస్టేజి అదనము. 3 తులములకు రు. 7/-, 6 తులములకు రు. 13/-, 15 తులములకు రు. 30/- గలదు. యీ బంగారము మంచిదని అనేకమంది ఉత్తరములు వ్రాసినారు. కావలసిన రుజువు పరచేయెడల రు. 1,500 బహుమతి యివ్వబడును. పూర్తి తృప్తినిచ్చును. లేని యెడల పైకము వాపసు. నేడే వ్రాయండి.

PRADHAN KARYALAYA P. B, 75 (D-11) AMRITSAR

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ అటవీశాఖ

అప్పరు గోదావరి డివిజను

కలప వేలం నోటీసు

రాజమహేంద్రవరము కలపడిపోలో విల్వయుంచబడిన ఘుమారు 30,000 ఘ.అ. చేకు మారు జాతి కలప లాట్లవారీగా ది 24-3-60 న ఉదయం 11 గంటలకు అవసరమైనచో మరుచటి దినములలోను, అప్పరు గోదావరి జిల్లా ఫారెస్టు ఆఫీసరు వారిచేగాని వారి అనుమతి పొందిన మరి యొకరిచేగాని బహిరంగముగా వేలం వేయబడును.

పాడదలచినవారు ప్రతిలాటుకు రు. 500/-లు చొప్పున పాటకు పూర్వమే ధరావత్తు కట్టవలెను. పెచ్చుపాటదారుడు, పాట అనంతరము, అదేరోజు సాయంత్రము లోగా, పాట మొత్తంలో పదవభాగము సొమ్ము చెల్లించవలెను. ఇతర వివరములకు జిల్లా ఫారెస్టు ఆఫీసులోగాని సర్కారు డిపోరేంజి ఆఫీసులోగాని తెలిసికొనవచ్చును.

సం॥ ఎ. కె. మాథూర్

జిల్లా ఫారెస్టు ఆఫీసరు,

అప్పరు గోదావరి డివిజను.

కాంగ్రెసులో ఐక్యత లేకుంటే 1952 పునరావృత్తి

మంత్రి శ్రీ పళ్ళంరాజు హెచ్చరిక

బందర్, మార్చి 17

ఆంధ్రప్రదేశ్ అటవీ, పశుపోషణ, మత్స్యశాఖల మంత్రి శ్రీ మల్లిపూడి పళ్ళంరాజు 11వ తేదీన ఇక్కడకు వచ్చినప్పుడు బందరుకోట దగ్గరఉన్న అడవిని లాంచీపేట వెళ్ళి పరిశీలించి వచ్చారు. కృష్ణాజిల్లా కాంగ్రెసు భవనములో పట్టణ కాంగ్రెసు కార్యకర్తల సమావేశములో కూడా ఆయన ఉపన్యసించారు. శ్రీ చిన్నకోట వెంకటస్వామి నాయుడు కాంగ్రెసు వారిలో క్రమశిక్షణ ముఖ్యమనీ ఇక్కడ కొన్ని పరిశ్రమలు స్థాపించవలెననీ కోరారు. శ్రీ నాయుడునాగేశ్వరరావు ప్రభుత్వ ఉద్యోగులు కాంగ్రెసు వారంటే నిర్లక్ష్యంగాను అమర్యాదగాను చూస్తున్నారనీ ఆహార పదార్థముల ధరలు విపరీతంగా పెరిగిపోవుచున్నవనీ అన్నారు. శ్రీ వడ్డి రంగారావు కాంగ్రెసు వారులలో క్రమశిక్షణ ఐక్యతముఖ్యమనుకుంటాంనీ వర్కర్లు ప్రజలలోనికి వెళ్ళి సేవ చేసినయెడల కాంగ్రెసుకు ఎక్కువ బలము చేకూరుననీ తెలిపారు. శ్రీ మర్రి వేదాద్రి ఆహార పదార్థముల ధరలు విపరీతంగా పెరుగుచున్నవి కాబట్టి వాటిని ముఖ్యముగా అరికట్ట వలసినదిగా విజ్ఞప్తి చేశారు.

మంత్రి శ్రీ పళ్ళంరాజు కాంగ్రెస్‌లో యువకులకు స్థానమిచ్చి తగు ప్రోత్సాహం కల్పించాలని ప్రస్తావించారు.

ధాన్యం అంతా ఇప్పుడు పెద్ద రైతులవద్ద నిల్వఉండిపోయి మిల్లర్లకు విడుదల కావడంలేదనీ ఇప్పుడైనా కాంగ్రెసు కార్యకర్తలు గ్రామాలలోని పెద్ద రైతుల దగ్గరకువెళ్ళి పరిస్థితులు నచ్చచెప్పి వారు ధాన్యం విడుదల చేసేట్లు ప్రబోధముచేస్తే కాంగ్రెసు పలుకుబడి ప్రజలలో ఇంకా హెచ్చుతుందనీ కాంగ్రెసు వారిలో ఐక్యత ముఖ్యంగా ఉండాలనీ లేనియెడల 1962 సం॥రంలో జరుగనున్న ఎన్నికలలో 1952 సం॥లో జరిగినస్థితి సంభవించుననీ మంత్రి శ్రీ పళ్ళంరాజు హెచ్చరించారు.

సాయంత్రం మున్సిపల్ కార్యాలయ ఆవరణలో చైర్మన్ శ్రీపన్నాల వేణుగోపాలరావు సన్మాన పత్రము సమర్పించారు. శ్రీ కోళ్ళపర్తి నరసింహారావుగారు బందర్‌కు మురుగునీటి పారుదలస్కీము 1956లో తయారయిందనియూ ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో రెండవ స్థానములోచేర్చినప్పటికీ ఈ నాడు ద్వితీయ ప్రణాళిక అంత్యదశలోకూడా వెనుకబడి పోయినందుకు విచారము తెలిపారు.

(ప్రి-వి)

మళ్ళీ అణ్వస్త్ర ప్రయోగానికి అమెరికా తలంపు ?

వచ్చేయేడు ఉప్పుగుంతతీసి భూగర్భ ప్రయోగమట

వాషింగ్‌టన్, మార్చి 17

శాంతియుత ప్రయోజనాలకుగాను వచ్చేయేడాది మెక్సికో ప్రాంతములో భూగర్భమందు అణ్వస్త్ర ప్రయోగం కావించడానికి తలపెట్టినట్లు అమెరికా అణుశక్తి కమీషన్ నిన్నప్రకటించింది.

1958 అక్టోబరులో అంతర్జాతీయ ఒప్పందము ప్రకారము అణ్వస్త్ర ప్రయోగాలన్నీ ఆపివేయబడిన పిమ్మట అమెరికా తిరిగి ప్రయోగానికి పూనుకోదలచడము ఇదే ప్రథమము.

ఇంకా యీ ప్రతిపాదన పూర్తిగా ఐసెన్‌హోవర్ ఆమోదాన్ని పొందకపోయినప్పటికీ ఆ ప్రయోగాని కవసరమైన ఏర్పాట్లన్నీ ప్రారంభము కాగలవని అణుశక్తి కమీషన్ అధికారులు తెలిపారు.

ఈ అణ్వస్త్ర ప్రయోగము ఉప్పుగుంతలో జరుపబడుతుందట.

సంపూర్ణ నిరాయుధీకరణ

సోవియట్ రష్యాప్లాను

జెనీవా, మార్చి 17

నిరాయుధీకరణ గూర్చి పాశ్చిమ రాజ్యాలు పరిజరుపుతున్న సంప్రదింపుల్లో పూర్తి నిరాయుధీకరణకై రష్యా కాలపు పట్టిక ను ప్రతిపాదించినది.

క్రితపు ఆకురాలు కాలంలో జరిగిన సమావేశంలో రష్యా మూడుదశలతో కూడుకొన్న కార్యక్రమాన్ని సూచించి ఉండెను.

అమెరికా, రష్యా, చైనాలు తలా 17 లక్షల సైన్యాన్ని తగ్గించాలని బ్రిటన్, ఫ్రాన్స్, 6 లక్షల 50 వేల చొప్పున తగ్గించాలని సోవియట్ డిప్యూటిమంత్రి కోరాడు. 18 నెలలనుండి రెండు సంవత్సరాలలోగా ఈ రాజ్యాలు మిగతా సైన్యాన్ని రద్దుచేయాలి. విదేశీ సైనిక స్థావరాల ఎత్తివేయాలి. ఒక సంవత్సరంలోగా అన్ని అణు ఆయుధాల ధ్వంసంచేసి పారవేయాలి.

దేశముఖ్ ప్రతిపాదనకు కమ్యూనిస్టు పార్టీ బలం

న్యూఢిల్లీ, మార్చి 17

ఉన్నతాధికార పదవుల్లో ఉన్నవారిపైగల అవినీతి అభియోగాల్ని విచారించేందుకు జాతీయ ట్రిబ్యునల్‌ను ఏర్పరచాలన్న శ్రీ సి. డి. దేశముఖ్ ప్రతిపాదనను ఒక ప్రకటన ద్వారా భారత కమ్యూనిస్టు పార్టీ జాతీయ మండలి బలపరిచింది. శ్రీ దేశముఖ్ కావించే ఆరోపణల్ని ఆ జాతీయ ట్రిబ్యునల్ ముందుంచి వాటి నిజానిజాల్ని పరిశీలించాల్సిందిగా కమ్యూనిస్టు పార్టీ కేంద్రాన్ని కోరింది.

మార్చి 11 నుండి పార్టీ జాతీయ మండలి ఇక్కడ సమావేశమౌతున్నది.

నానావతి కేసులో బొంబాయి హైకోర్టు తీర్పును నిలిపి ఉంచేట్లు గవర్నరు ఉత్తర్వువేయడంపట్ల ఆశ్చర్యాన్ని విమర్శను వెల్లడిస్తూ మరో తీర్మానం చేయబడింది.

నర్సాపూర్, ఎల్లారెడ్డి గ్రామాలకు అదనపు బస్సు సర్వీసులు

హైద్రాబాద్, మార్చి 17

మార్చి 15 నుండి హైద్రాబాదు నుంచి నర్సాపూరు, మెదక్ లమీదుగా ఎల్లారెడ్డికి ఒక అదనపు ఎక్స్‌ప్రెస్ బస్సు సర్వీసూ, హైద్రాబాదునుండి నర్సాపూరుకు ఇంకో అదనపు ఎక్స్‌ప్రెస్ బస్ సర్వీసూ ప్రవేశపెట్టబడినవి. ఈబస్సులు దిగువ వేళల ప్రకారం నడుస్తాయి.

హైద్రాబాదు బ.వే. 5-30 16-00 నర్సాపూరు బవే.7-30 17-35 మెదక్ వచ్చేవేళ 19-00 బ.వే 19-10 యెల్లారెడ్డివేరేవేళ 20-10 యెల్లారెడ్డి బ.వే 6-45 మెదకు చేవే. 7-45 బవే, 7-55 నర్సాపూరు బవే. 7-45 9-20 హైద్రాబాదు చే.వే. 9-45 10-55.

మార్చి 19 న దేశమంతటా బ్యాంకు ఉద్యోగుల సమ్మె

కొత్తఢిల్లీ, మార్చి 17

అఖిలభారత బ్యాంకు ఉద్యోగుల సంస్థ గతరాత్రి ఒక ప్రకటనలో దేశమంతటా19వతేదీనలాంఛనప్రాయంగా ఒకరోజుసమ్మెజరపాల్సిందిగా బ్యాంకు ఉద్యోగులను కోరింది.

ట్రిబ్యునల్ మినహా ఇతర విధానాలద్వారా పరిష్కారాలు సాధిస్తామని ప్రభుత్వం మునుపు తానిచ్చిన హామీని ఉల్లంఘించినందుకు నిరసనగా యీసమ్మె పిలుపు ఇవ్వబడింది.

స్టేట్ బ్యాంకుఆఫ్ ఇండియా ఉద్యోగుల కోర్కెల్ని బలపరుస్తూకూడా ఈ సమ్మె ఉద్దేశించబడింది.

విశ్వవిద్యాలయాలలో ప్రవేశానికి వయః పరిమితి

న్యూఢిల్లీ, మార్చి 17

విశ్వవిద్యాలయాలలో ప్రవేశానికి కనీస వయః పరిమితిని నిర్దేశించాలని విశ్వవిద్యాలయ గ్రాంటులసంస్థ నిర్ణయించిందా అని లోకసభలో శ్రీ పి.సి. బారువా ప్రభృతులడిగిన ప్రశ్నకు కేంద్ర విద్యామంత్రి, డా॥ కె. ఎల్. శ్రీమాలి అవునని సమాధానం చెప్పారు.

ఉన్నత విద్యవల్ల పూర్తిగా లాభం పొందలేని చిన్న వయస్సులోనే విద్యార్థులకు విశ్వవిద్యాలయాలలో ప్రవేశం కల్పించడమే కనీస వయః పరిమితిని నిర్ణయించడానికి ప్రధాన కారణమని యీ సందర్భంలో లోకసభకు మంత్రి సమర్పించిన ప్రకటనలోవుంది.

అందువల్ల విశ్వవిద్యాలయ తరగతులలో చేరడానికి విద్యార్థులకు కనీస వయస్సు 17 ఏళ్ళు నిండి పొందడం వాంఛనీయమని విశ్వవిద్యాలయ గ్రాంటులసంస్థ నిర్ణయించింది. కాని ఈ నిర్ణయాన్ని తక్షణమే అమలుజరపడం కష్టం కాబట్టి ప్రస్తుతానికి తొలిచర్యగా 16 ఏళ్ళు నిండిన వారికి తొలిడిగ్రీ తరగతులకు ప్రవేశం కల్పించ వచ్చునని విశ్వవిద్యాలయాలకు సూచించాలని ఆ సంస్థ నిర్ణయించింది.

దాదాపు 3న్నర లక్షల ఎకరాల్లో పొగాకు పంట

హైద్రాబాదు, మార్చి 17

తొలి అంచనా నివేదిక ప్రకారం 1959డిసెంబరు మాసాంతానికిరాష్ట్రంలోపొగాకు 3,36,000 ఎకరాల విస్తీర్ణంలో వేయబడినట్లు తెలుస్తోంది. గత సంవత్సరం ఇదేకాలంనాటికి ఈ పంట క్రిందవున్నభూమి విస్తీర్ణం 3,35,700 ఎకరాలు. అంటే నిరుటిమీద ఈ సంవత్సరం విస్తీర్ణం 0.8 శాతం ఎక్కువ. ఇదే గత 5 సంవత్సరాలకు సగటున చూస్తే 3.28.300 ఎకరాలలో వేసినట్టు తెలిసింది. దీన్నిబట్టయితే యీ సంవత్సరం విస్తీర్ణం 2.0 శాతం ఎక్కువ.

ఈపంట హైద్రాబాదు, నిజామాబాదు, మహబూబునగరం, కరీంనగరం జిల్లాలలో నిరుటి విస్తీర్ణమంతలోనే వేయబడగా శ్రీకాకుళం, విశాఖపట్టణం, తూర్పు గోదావరి. గుంటూరు, అనంతపురం, కడప, చిత్తూరు, వరంగల్లు, ఖమ్మంజిల్లాలలో ఎక్కువవిస్తీర్ణంలోనూ రాష్ట్రంలోని మిగతా జిల్లాలలో తక్కువవిస్తీర్ణంలోనూ వేయబడింది.

తూర్పుగోదావరి పశ్చిమగోదావరి కృష్ణా, గుంటూరు, నెల్లూరులోని కందుకూరు తాలూకా, కర్నూలు, నల్గొండ, ఖమ్మంజిల్లాలలో ఇది ముఖ్యమైనపంట. రాష్ట్రంలోపండే మొత్తం పంటలో 80 శాతం ఈ జిల్లాలలోనే పండించబడుతోంది.

మొత్తంమీద పంట పరిస్థితి సంతృప్తికరంగానే వున్నట్లు తెలుస్తోంది. కడప జిల్లాలో కొన్ని చోట్ల మాత్రం నీటి వనరు దృష్ట్యా కొంత దెబ్బతిన్నది. కరీంనగరం జిల్లాలో కొన్నిచోట్ల సమయానికి తగిన వర్షాలు లేక నాటు ఆలస్యంఅయింది. అదిగాక తెగులు తగిలి వాతావరణం సరిగాలేకకూడ కొంత దెబ్బతిన్నది. అనంతపురం జిల్లాలోని అత్మకూరు తాలూకాలో పంట లేతగా వుంది. పశ్చిమగోదావరి జిల్లాలోని నర్సాపూరు, చింతలపూడి తాలూకాలలోనూ, అనంతపురం జిల్లాలోని కదిరి తాలూకాలోనూ, గుంటూరు జిల్లాలోని బాపట్లతాలూకాలోనూ యీ పంట విస్తారంగా పెంచటం జరుగుటలేదు.

లక్కదీవులకై కుష్ఠు వ్యాధి సలహాదారు

భారత ప్రభుత్వంచే డాక్టర్ రాయ్ నియామకం

కాలికట్, మార్చి 17

ఆంధ్రప్రదేశ్ కుష్ఠువ్యాధినివారణ రిజైర్డు అధికారి డి. నరసింహారావు భారత ప్రభుత్వ హోంవ్యవహారాల మంత్రాంగంచే కుష్ఠువ్యాధి నివారణ గూర్చి గౌరవ సలహాదారుగా లక్కదీవులు మినికాయి అమిన్ దీవులకై నియోగింపబడినారు.

ఆ దీవులలో కుష్ఠువ్యాధి ఏమేరకు గలదో పరిశీలించి దాని నివారణకు తగుసలహా లివ్వవలసిందిగా కోరబడినారు.

వెండి,బంగారాల ధరలు

సముద్రాల రాఘవులుగారి చంద్రయ్య దుకాణం

హైద్రాబాద్, మార్చి17

సిద్దంబర్ బజార్, ఫోన్	నెం: 4890
బంగారం	130-4-0
అశోక్ చీప్స్	130-8-0
నవరను	85-8-0
వెండి తు॥ 100కి	219-8-0
చిల్లర తు 1 కి	2-8-6

లేఖావళి

సేతు సింధి సుంకర్లకు అన్యాయాలు

ఆర్యా!

ఆంధ్రప్రదేశ్ అవతరించకముందు తెలంగాణ సుంకర్లకై మా సానికి 8 రూ.ల వేతనము చొప్పున యేడాదికి 96 రూ. తహసీలుకు సరిపోవునట్లు భూమిని పీర్కి పట్టాలు యివ్వబడినవి ఈ ఈనాము భూములు ఇవ్వనివారికి అదే 8 రూ. వేతనంగా నడిపించినారు కాని యివ్వబడిన ఇట్టి భూములుకూడ కొన్ని భూకామందుల కాస్తులోనే ఉండిపోయినవి. ఆంధ్రప్రదేశ్ అవతరణానంతరం ప్రభుత్వము జి. ఓ. 3092/57 ఏ 6 తేది 28-6-57 ప్రకారము సేతు సింధీలకై నిర్ణయించబడ్డ భూములు భూకామందుల దగ్గరనుండి తీసి పీర్కి స్వంతముచేసి పట్టాలు యివ్వాలని ఉంది సర్క్యులర్ ప్రకారము ఈనాము భూములన్నీ పట్టాలు చేయబడినవి. మా సానికి 6 రూ. వేతనములుకూడ నిర్ణయించబడినవి. కాని కొన్ని గ్రామములలో భూకామందుల కబ్జాలో ఉన్న భూములు దరఖాస్తు పెట్టుకున్నను వీరికి కాస్తుకు యివ్వడంలేదు. పటేలు పట్వారీలు నిర్బంధముగా వసూలు కావలసిన తహసీళ్ళు వసూలు చేస్తూనే ఉన్నారు. ప్రతి ఆఫీసర్ టూరుపోయి 24గంటలు పనిచేయించుకుంటున్నారు. 1 1/2 సం॥ నుండి వారికై నిర్ణయించబడిన వేతనాలుకూడ యివ్వడము లేదు పై అధికార వర్గాలవారికి ఈ అన్యాయాలను వివరిస్తూ మనవి చేసుకున్నప్పటికిని మాకు పైనుండి ఇబ్బెటు రాలేదు మీకు మేము సహాయము చేయలేమని త్రిప్పి పంపిస్తున్నారు. ఈ పరిస్థితుల దృష్ట్యా ప్రభుత్వ ఆర్డర్ ప్రకారము ఈ సుంకర్లకు న్యాయము కల్పించుమని ప్రభుత్వాన్ని కోరుకుంటున్నాను.

ఇట్లు

బి. రాజరాం

ఎం.ఎల్.ఏ, కరీంనగరం.

నందనం గ్రామపంచాయతీ సభ్యుని పరివర్తన

ఆర్యా!

భువనగిరి తాలూకా నవాతుపల్లి గ్రామమునకు భిక్షుకులువచ్చి ప్రభుత్వ భూమిలో గుడిసెలువేసుకొనగా గ్రామ పంచాయతీ సభ్యులొకరు వారినుండి గుడిసెల మామూలుపేరుతో 5మొదలు కొని 10 రూపాయల వరకు వసూలు చేసుకొనుట పరిపాటి అయినది. ఇదియే కాక గ్రామములోని వారిమధ్య తగాయిదాలుపెంచి వారి వద్ద కూడా డబ్బులు తీసుకొనుట జరుగుచున్నది. కనుక ఆసభ్యుని ప్రవర్తనపట్ల వెంటనే ప్రభుత్వమువారు విచారణ జరిపించాలని కోరుతున్నాను.

ఇట్లు

కె. సోమయ్య

నావాతుపల్లె తా॥ భువనగిరి

15-3-60

భారత దేశంలో తయారైన రైలు ఇంజనుకు ప్రదర్శన పరికరాలు

న్యూఢిల్లీ, మార్చి 17

విద్యుచ్ఛక్తితో నడిచే పరికరాలు ఇంజన్లకు కావలసిన పరికరాలను సప్లయి చేసే కంట్రాక్టును ఇంగ్లీష్ ఎలెక్ట్రికల్ కంపెనీకి భారత రైల్వే మండలి ఇచ్చింది. ఈ ఇంజన్లను చిత్తరంజన్ కర్మాగారంలో తయారు చేస్తారు. భారత దేశంలోని సెంట్రల్ రైల్వేకోసం ఈ యింజన్ల నమూనాను ఇంగ్లీష్ ఎలెక్ట్రిక్ కంపెనీ 1955 లో తయారు చేసింది. ఇంగ్లీష్ ఎలెక్ట్రిక్ కంపెనీ ఉద్యోగుల సహకారంతో విభాగాలను అమర్చడం పరీక్షించడం జరుగుతవి.

త్వరలో !

శంభూ ఫిలిమ్స్

నమ్మిన బంటు

తా॥ నాగేశ్వరరావు, సావిత్రి, రంగారావు, రేలంగి.

జగత్

హైదరాబాదు.

ఆటలు: 2-30, 6-00, 9-30 గం॥

4 వ వారం

నియోలైట్ ఫిలిమ్స్:

మేడమ్ X Y Z

తా: షకిల, నళినీఘోంకర్, సురేష్, పమ్మి, డేవిడ్, కమర్, పూర్ణిమ, భగ్‌వాన్, ఫాణ్.

దర్శకత్వం: నానాభాయ్‌భట్.

సంగీతం: చిత్రగుప్త.

అశోక్ హైద్రాబాద్. మనోహర్ సికింద్రాబాద్.

ఆటలు: 3-30, 6-30 మరియు 9-30 గం॥

(Trupix) —మెజిస్టిక్ పిక్చర్స్ విడుదల.

20 వ సంయుక్త వారం

శ్రీ ప్రొడక్షన్స్ వారి

శాంతి నివాసం తెలుగు



తా॥ నాగేశ్వరరావు, రాజసులోచన, రేలంగి, రమణారెడ్డి, నాగయ్య, కాంతారావు, ప్రమీల, హేమలత, సూర్యకాంతం.

రాయల్ హైద్రాబాద్. అజంతా సికింద్రాబాద్.

ఆటలు: 2-00, 5-45, 9-30. ఆటలు: 2-15 6-00, 9-30.

పూర్ణా థియేటర్ - (విశాఖపట్నం.)

హనుమాన్ - రాయ్‌చూర్

(Nima) రాజశ్రీ విడుదల.

నేటి రాత్రి నేటి రాత్రి

మాతూ పిక్చర్స్

నిత్యకళ్యాణం పచ్చతోరణం

తా: కృష్ణకుమారి, చలం, గుమ్మడి, సి. ఎస్. ఆర్. రమణారెడ్డి సూర్యకాంతం, సీత, నల్లరామమూర్తి.

రాజేశ్వర్ - సికింద్రాబాద్.

ఆటలు: 2-30, 6-00, 9-30 గం॥

తదుపరి మార్పు:

సాగర్ హైద్రాబాద్. మార్కండేయ వరంగల్

(Nima) ఉదయశ్రీ రిలీజ్.

12 వ సంయుక్త వారము

బి. ఆర్. ఛోప్రా వారి

ధూల్ కా ఫూల్

తా॥ రాజేంద్రకుమార్, మాలాసిన్హా, మన్‌మోహన్‌కృష్ణ, నంద, లీలాచిట్నీస్, దేశిఇరాని,

దర్శకత్వం: వ్యాస్ ఛోప్రా సంగీతం: యన్. దత్తా. రచన: పండిట్ ముఖరంశర్మ.

దిల్‌షాద్ హైద్రాబాద్. ప్యారడైజ్ సికింద్రాబాద్.

ఆటలు: 3-15, 6-15, మరియు 9-30 గం॥

5 వ వారము: సాదియా - బొరంగాబాదు. దీపక్ - లాతూర్

మూవీస్ (ప్రయివేట్) లిమిటెడ్ విడుదల.



వాణిజ్యవ్యాపారాలు

మెసర్స్ కల్పసూర్యనారాయణ
మర్చంట్ అండ్ కమీషన్ ఏజంట్
ఉస్మాన్‌గంజ్ - హైద్రాబాదు
ఫోన్ నెం. 4412

హైద్రాబాద్, మార్చి 17
(పల్లా ఒక్కంటికి 120 శేర్లు)

దొడ్డు బియ్యం	61-8-0 62-12-0
సెంబర్లు కొ॥	63-0-0 66-8-0
సాంబర్లు పా॥	75-0-0 80-0-0
కొత్తసాంబర్లు	67-0-0 73-5-0
మూకలు	37-0-0 46-0-0
వరంగల్ సాం. పా॥	88-0-0 90-0-0
కందులుపెద్దవి కొ॥	54-0-0 57-0-0
కందులుచిన్నవి కొ॥	46-0-0 48-0-0
మినుములు	52-0-0 54-0-0
సెనగలు	45-0-0 46-0-0
తెల్లం	55-0-0 66-0-0
పేసళ్ళు కొ॥	49-0-0 54-0-0
తెల్లజొన్నలు	46-0-0 48-0-0
పచ్చజొన్నలు	39-0-0 43-0-0
మిరపకాయలు	190-0-0 250-0-0

సెంట్రల్ రైల్వే వైద్యశాఖ
సికింద్రాబాద్ డివిజన్
టెండర్లు
సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి. 1-4-1960 మధ్యాహ్నము గం॥ 1-00 వరకు డివిజనల్ మెడికల్ ఆఫీసర్ (1) సెంట్రల్ రైల్వే లాలగూడ వారిచే స్వీకరింపబడును. క్రింది స్టేషనులు కనస్టర్ వెన్సీ కంట్రాక్టులకొరకు విడివిడిగా 1-5-1960 నుండి 31-3-1961 వరకు మరియు 1-5-1960 నుంచి 31-3-1963 వరకు క్రమము ననుసరించి టెండర్లు దాఖలుచేయవలెను.
I) లాలగూడ.
II) సికింద్రాబాద్, నాంపల్లి మరియు హుస్సేన్‌సాగరు పంపింగ్ స్టేషన్‌లను కలుపుకొని.
ధరావతుపైకము, నియమించబడవలసిన కార్మికుల సంఖ్య నగైరా వివరములు డివిజనల్ మెడికల్ ఆఫీసర్ లాలగూడ వారి ఆఫీసునుండి పొందవచ్చును. 20-3-60 నుండి టెండరు ఫారములు దరఖాస్తు పెట్టుకున్న వారికి ఒక్కొక్కటి రూ. 2/- (రెండు రూపాయల) ధరకు ఇవ్వబడును.
డివిజనల్ మెడికల్ ఆఫీసర్ (1)
లాలగూడ,
తేది 15-3-1960

6 వ వారం
చంద్రికా పిక్చర్స్ వారి
శ్రీకృష్ణ రాయబారం
(తెలుగు)
షిష్‌మహల్
అమీర్‌పేట.
సెలెక్టు - బొల్లారం.
ఆటలు:- 2-30, 6-00, 9-30 గం॥
మరియు
లక్ష్మి వరంగల్.
ప్రభాత్ పిక్చర్స్ విడుదల.
(Trupix)

గ్రామవార్తలు

కంపోస్టు ట్రేనింగ్ శిబిరం

నాంపల్లి, మార్చి 17

చింతపల్లి పంచాయత్ సమితి (నల్గొండ జిల్లా) కి చెందిన నాంపల్లి గ్రామంలో యీనెల 12 నుండి 14 వ తేది సాయంత్రంవరకు 5 సర్కిళ్ళకు చెందిన 50 మంది ప్రతినిధులతో కంపోస్టు ట్రేనింగ్ శిబిరం నిర్వహింప బడింది. శ్రీ ఉప్పల లక్ష్మయ్య (చింతపల్లిసమితి ఉపాధ్యక్షులు) శిబిరాన్ని ప్రారంభించారు. శ్రీ అబ్దుల్ సత్తార్ (కంపోస్టు ఫీల్డుమన్) ఎరువులను ప్రోగుచేయు విధానాన్ని చూపించినారు. శ్రీ జి. కేశవరెడ్డి, జమాల్ హష్మి, ఆనంద్ గ్రామ సేవకులు చీకుటెర్వులు పచ్చి ఎరువులు, క్రిమికీట ఎరువులలో ఉండు శక్తులను, వాటిని వివిధ భూములలో వినియోగించు మోతాదులను వివరించినారు.

గ్రంథాలయ స్థాపన

మరుకూకు, మార్చి 16

గజవెల్లి తాలూకాలోని మరుకూకు గ్రామమునగల గ్రంథాలయ కార్యక్రమం పోలీసు చర్యానంతరము స్తంభించిపోయెను. తిరిగి స్థానికపు యువకులు కలసి "శ్రీ పాండురంగ గ్రంథాలయము"ను పునః స్థాపించినారు. సుమారు 150 పుస్తకములు పోగు చేసినారు. గోలకొండపత్రిక తెప్పించబడుతున్నది. శ్రీ ఎం. శివనారాయణ ఆంధ్ర సచిత్ర వార పత్రికకు సంవత్సరము చందా విరాళంగా ఇచ్చారు. కార్యవర్గము యీ ప్రకారము ఎన్నుకొనబడినది: ఎమ్. రామచంద్రారెడ్డి (అధ్యక్షులు), ఎం. వాసయ్య (ఉపాధ్యక్షులు). గోలి ఏకనాథము, ఎర్రగుంటసత్తయ్య (కార్యదర్శులు), ఎర్రగుంటసాయిలు (కోశాధిపతి), ఆంజనేయశర్మ, ఎం. బాగారెడ్డి, పి. కొండయ్య, చకిలం నరసయ్య, ఎస్. ఎన్. రామచందర్ (సభ్యులు).

పాగాటూల్స్ ఉద్యోగుల యూనియన్

సర్వసభ్య సమావేశము 16 వ తేదీన శ్రీ ఎస్. సత్యనారాయణ రెడ్డి అధ్యక్షతన జరిగి యూనియన్ ఆర్గనైజింగ్ కార్యదర్శి ఎం. రహిముద్దిన్ సస్పెన్షన్‌ను యాజమాన్యవర్గం వారు ఉపసంహరించుకోకపోతే 22 వ తేదీనుండి టూల్స్‌డౌన్‌సమ్మె జరుపాలని ఆదేశించింది

న్యూయార్కు ప్రత్తి

న్యూయార్కు, మార్చి 17

ప్రారంభము	32 . 31
ముగింపు	32. 26

వసువు	98-0-0 100-0-0
ఉల్లిగడ్డ కొ॥	12-0-0 15-0-0
చింతపండు కొ॥	69-0-0 100-0-0
నల్లవులువలు	37-8-0 38-4-0
తెల్లనువ్వులు	98-0-0 110-0-0
సజ్జలు	42-0-0 44-8-0
పెద్ద కందిపప్పు	77-8-0 78-0-0
చిన్న కందిపప్పు	64-0-0 68-0-0
సెనగపప్పు	54-0-0 54-8-0
పెసరపప్పు	68-0-0 72-0-0
మినుప పప్పు	71-0-0 72-0-0
ఆముదాలు	67-8-0 69-0-0
లంకపిండి	46-8-0 48-0-0
ఇలాతికాయ చి॥	71-0-0 72-8-0
యెర్రి నువ్వులు	97-0-0 103-0-0
యెర్రి బొబ్బర్లు	50-0-0 54-0-0

(12 శేర్ల మణుగు)

అల్లం	5-8-0 7-4-0
యెల్లిగడ్డ	6-0-0 8-0-0
పల్కుమూకె	19-0-0
ఆలుగడ్డ	3-8-0 4-0-0

ఈప్రకారం ఈ రోజు అయిన ధరలు వ్రాయించినాము గిట్టిన సరుకులు పంపవచ్చును, తెప్పించుకోవచ్చును.

(మొదటి పేజీ తరువాయి)

అయితే ఇన్నేళ్ళు యీ ఉద్యమం జయప్రదముగానే సాగుతున్నప్పటికీ, అది ఇంకా అడుగులాలా ప్రజల స్వంత ఉద్యమము కాలేదనీ ప్రభుత్వము కార్యక్రమాలను తలపెట్టటము, పనులు చేయటము, ప్రజలు పాల్గొనటము జరుగుతూ ఉండేదనీ ప్రజలే తమ అవసరాలను గుర్తించుకొని వసతులను పూనుకోవాలనీ ఇందుకు ప్రభుత్వము తగిన సిబ్బందిని, సాంకేతిక సహాయాన్ని, ధనాన్ని సమకూరుస్తుందనీ ఇలా ఉద్యమము ప్రజల ఉద్యమముగా మారినప్పుడు, రెండు మంచి ప్రయోజనాలు కలుగుతాయి. ఒకటి అభివృద్ధి కార్యక్రమము ప్రభుత్వ పరమైవుండి ప్రజల విమర్శలకు గురి అవటము పోయి, ప్రజలమీదనే ఆధారపడి ఉంటుంది. రెండవ ప్రయోజనము- ప్రభుత్వవ్యవస్థ ప్రజల ఓట్లమీద ఆధారపడటమేకాక, ప్రజలు పాల్గొనటం మీదకూడా ఆధారపడి ఉంటుందనీ మంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి వివరించారు.

ఈ ఉద్దేశ్యముతోనే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజాస్వామిక వికేంద్రీకరణ విధానాన్ని ప్రవేశ పెట్టినాయి. దీని ప్రకారము రాష్ట్ర ప్రభుత్వ స్థాయికి దిగువన మూడు స్థాయిలు ఉంటాయి-జిల్లా పరిషత్తులు, పంచాయతీ సమితులు, పంచాయతీలు. పంచాయతీ గ్రామవ్యవస్థ. ఒక మండలంలోని పంచాయతీల అధ్యక్షులందరూ కలసి, పంచాయతీ సమితిని ఏర్పరచుకుంటారు. పంచాయతీ సమితుల అధ్యక్షులందరూ కలసి జిల్లాపరిషత్తును స్థాపించుకుంటారు. సమితులు, పరిషత్తులు కార్యకలాపాల్లో శాసనసభ్యులు పార్లమెంటు సభ్యులుకూడా పాల్గొంటారు. అంటే యీ విధముగా ప్రతి గ్రామము పంచాయతీ పరిమితినిదాటి, రాష్ట్ర పరిపాలనా రంగములో కొన్ని అధిక బాధ్యతలను నిర్వహించటానికి పీలవుతుంది. నాబజారు, నాగ్రామం, నాతాలూకా అనే సంకుచిత దృష్టి పోయి, జాతీయ భావము ఏర్పడుతుంది. దీనితో ఎన్నో శతాబ్దాలక్రితం అడుగంటిన సంఘీభావము తిరిగి ప్రాప్తిస్తుందని మంత్రి చెప్పారు. రాష్ట్రములోని 28,000ల గ్రామాలకు కలిపి, 14,286 పంచాయతీలను ఏర్పరచుకున్నాం. ఇకముందు స్థానిక అభివృద్ధి కార్యక్రమాలకు పంచాయతీ కేంద్రంగా ఉంటుంది అని ఆయనఅన్నారు.

రాష్ట్రంలో 235 మండలాల్లో ప్రభుత్వం పంచాయతీ సమితులను ఏర్పాటు చేసింది. 1960-61 సంవత్సరంలో మరొక 37 సమితులను ఏర్పాటు చేయాలని ఉంది. సమితిలో పంచాయతీల అధ్యక్షులేకాక, వివిధవిషయాలనుగురించి తెలిసిన ఆరుగురు "కోఆప్టెడ్" సభ్యులుకూడాఉంటారు. రాష్ట్రంలోని 20 జిల్లాలకు 20 జిల్లా పరిషత్తులను ఏర్పాటు చేయడమయినది. పాతజిల్లా బోర్డులను రద్దుచేశాం. అవి ప్రజల మన్ననలను కోల్పోయినాయి. అవి ఇప్పటి మారిన పరిస్థితులకు పనికిరావు. జిల్లా పరిషత్తులు సమితుల కార్యకలాపాలను పరిశీలిస్తూ ఉంటాయి. సమితుల బడ్జెట్లను ఆమోదిస్తాయి. పూర్వంలో జిల్లా బోర్డులు చేసే పనులను నిర్వహిస్తాయి.

ఇలా సమాజ వికాస ఉద్యమాన్ని ప్రజలపరంచేయాలంటే ఆయా గ్రామములలో కూడా స్థానికంగా ఉత్సాహముతో పనిచేసే గ్రామసహాయకులు కావాలి. క్రమపద్ధతి, క్రమశిక్షణ. సాంకేతిక శిక్షణ- ఈ విషయాలలో మనము నేర్చుకోవలసి ఉన్నది చాలా ఉంది, కాబట్టి ఈగ్రామ సహాయకులు కూడా సరైన శిక్షణను అలవరచుకోవాలి. అందుకని ప్రభుత్వం శిక్షణా కేంద్రాలను నడుపుతోంది. ఆ కేంద్రాలలో వివిధ విషయాలను గురించి గ్రామ సహాయకులుశిక్షణపొందుతారు, 1959 డిసెంబర్ చివరివరకు 2896 శిక్షణా కేంద్రాలు నిర్వహించబడినాయి. 1,19,599 మంది పురుషులు, 6620 స్త్రీలు శిక్షణ పొందారు. గ్రామాల్లోని ఉపాధ్యాయులు కూడా సమాజవికాస ఉద్యమ విషయంలో శిక్షణ పొందుతున్నారు అని కూడా శ్రీ రంగారెడ్డి వివరాలందజేశారు.

ఇదే విధంగా, పంచాయతీ సమితుల సభ్యులకు కూడా శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిశ్చయించిందని ఆయన తెలిపారు.

ఈ ఉద్యమం ఆరంభమైన 1952 నుంచి 1959 సెప్టెంబరు దాకా 47.47 లక్షల మణుగుల మేలురకపువిత్తనాలు రైతులకు సప్లయి చేయబడినాయి. జపాను పద్ధతి వరిసాగు 1959 ఏప్రిలు నుంచి 1959 సెప్టెంబరు వరకు 5,80,450 ఎకరాల్లో అమలు జరుపబడింది. ఉద్యమం ఆరంభమైనప్పటి నుంచి 1959 సెప్టెంబరు దాకా, చిన్ననీటిపారుదల స్కీములకింద 4,28,496 ఎకరాల భూమి సాగులోనికి తేబడింది. 4,513 పాఠశాలలు స్థాపించబడ్డాయి. 9,298 మామూలు పాఠశాలలను బేసిక్ పాఠశాలలుగా మార్చారు. 133 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను స్థాపించారు. 9,891 సహకార సంఘాలు పనిచేస్తున్నాయి. 10.82 లక్షల మంది సభ్యులున్నారు.



గంగా- జైసల్మీర్ రిసాలా; రాజపుటానాకు చెందిన ఒంటెలదళం జరుపుతున్న విన్యాసం దృశ్యం. ఇది భారత రాజధాని నగరంలో జరిగిన రిపబ్లిక్ దినోత్సవాల సందర్భంగా తీసిన ఫోటో.

అహ్మదాబాద్‌లో గుజరాత్ ప్రభుత్వ పీఠం

తాత్కాలిక ఏర్పాట్లు చురుకుగా సాగుతున్న వైనం

అహ్మదాబాద్, మార్చి 17

ఏర్పరచబడే గుజరాత్ రాష్ట్రానికి అహ్మదాబాద్‌ను రాజధానిగా చేయుటకు తగు వసతి సౌకర్యాలు వెదకబడుతున్నవి. ఇక్కడ తాత్కాలిక ప్రాతిపదికపైనే గుజరాత్ ప్రభుత్వ పీఠము ఏర్పరచ బడగలదు. మే 1 వ తేదీన గుజరాత్ రాష్ట్రానికి ప్రారంభోత్సవం చేయబడుతుంది. విద్యా సంస్థలకై కట్టబడిన భవనాల ప్రభుత్వం తన కార్యాలయాల ఉంచడానికై తీసుకొన్నది. మూడువేల మంది ఉద్యోగులకై వసతి సౌకర్యాల్ని కల్పించుటకు పౌరశ్రామికులకై నిర్మించ బడిన గృహాలు ఇతర రకములగు ఇండ్లు స్వాధీనం చేసుకొనబడుతున్నవి. మొదటి మరియు రెండవ తరగతి అధికారులకై ఇక్కడ ఇండ్ల కొరత ఉన్నది.

క్రొత్తగా నిర్మించబడిన పాలి టెక్నిక్ భవనంలో సెక్రెటేరియట్ ఉంచబడినా వివిధప్రభుత్వ కార్యాలయాలు నగరపుఇతరభాగాలలో ఉంచబడుతవి.

క్రొత్త సివిల్ ఆస్పత్రికై నిర్మించబడిన ఔట్ పేషెంటు విభాగం గుజరాత్ శాసనసభ సమావేశాలకై ప్రత్యేకించబడినవి. షాహిబాగ్ ప్రాంతములోని డివిజనల్ కమిషనర్ భవనము మరమ్మతు చేయబడి గవర్నర్ నివాసానికి ఇవ్వబడుతుంది. దానిసమీపంలో గల జిల్లా కలక్టర్ భవనం ముఖ్యమంత్రి వసతిగృహం చేయబడుతుంది. మిగతా మంత్రులు హైకోర్టు జడ్జీలకు వసతి చూపబడగలదు.

.....

హైద్రాబాదుకు యుగోస్లావియా బృందం రాక

హైద్రాబాద్, మార్చి 17

ఈ నెలాఖరు వారంలో ఐదుగురు సభ్యులు గల యుగోస్లావియా కళాకారుల బృందం హైద్రాబాదుకు వస్తుంది. ఈబృందానికి నాయకుడు, డా. మిలాజ్ ఝుంకో ఈయన క్రోపన్ రిపబ్లికు మంత్రివర్గ సభ్యుడేగాక, క్రోటియా కమ్యూనిష్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు కూడ, ఇతర సభ్యులు 1. కోనవిస్కీ మసెడోనియాలోని స్పోపెకు జేవిశ్వవిద్యాలయం రెక్టార్ 2. డూసన్ స్కోవ్‌రన్, బూగ్రాడులోని సంగీత అకాడమీ ఆచార్యుడు, నిర్వాహకుడు. 3. పీటర్ లివోకు, రచయిత, 4. ఫిలిపోవిక్, టర్కో-యుగోస్లావియా చరిత్రలోనిపుణుడు.

ఈ బృందంవారు ముఖ్యమంత్రిని, విద్యామంత్రిని కలుసుకుంటారు. ఉస్మానియా విశ్వవిద్యాలయాన్ని, నగరంలో చూడదగిన ఇతర స్థలాలను కూడ సందర్శిస్తారు.

ఈబృందం మార్చి 24 మధ్యాహ్నం 1 గంటకు సికింద్రాబాదు విచ్చేసి మరుసటిరోజు సాయంత్రం 3-30 గం. కు విమానంలో వెళ్ళిపోతారు.

రిజాలు, అద్దెబండ్ల రిజిస్ట్రేషను

రిజాలతోసహా అద్దెబండ్లుగల యజమానులకు, రిజాలాగేవాళ్లకు, సామాన్యప్రజలకు సమాచారం తెలియటానికిగాను, అద్దెబండ్లు రిజిష్టరు చేసుకోవటం రిజా లాగేవాళ్ళకు లైసెన్సులు ఇవ్వడం గోషామహల్ పోలీసు బారక్సులో 1-4-1960 ఉదయం 10-30 గంటలనుండి జరుగుతుందని ప్రకటించబడుతోంది.

ఆఫీసులు పనిచేసే అన్ని రోజుల్లో ఉదయం 10-30 నుండి సాయంత్రం 3 గంటలవరకు ఈకార్యక్రమం కొనసాగుతుంది.

.....

దేశంలో సీసం - తుత్తి నాగం ఖనిజాల ఉత్పత్తి

న్యూఢిల్లీ, మార్చి 17

భారత దేశంలో 1960 జనవరిలో 13818 మెట్రికు టన్నుల సీసం-తుత్తి నాగం ఖనిజాలు ఉత్పత్తిఅయ్యాయనీ, 1959 జనవరిలో వాటిఉత్పత్తి 13,444 మెట్రికు టన్నులు మాత్రమే అనీ భారత గనుల సమాచారశాఖ ప్రకటించింది. ఇదంతా రాజస్థాన్ రాష్ట్రంలో ఉదయపూర్ జిల్లాలో జవార్ గనులలోనే ఉత్పత్తి అయింది.

అందులో సీసం ఎక్కువపాళ్ళు వున్న మిశ్రమం 554 మెట్రికు టన్నులు. తుత్తినాగం ఎక్కువపాళ్ళు వున్న మిశ్రమం 851 మెట్రికు టన్నులు. అంతకుముందుసంవత్సరం అదేనెలలో సీసం ఎక్కువపాళ్ళు వున్న మిశ్రమం 625 మెట్రికు టన్నులు. తుత్తినాగం ఎక్కువపాళ్ళు వున్న మిశ్రమం 808 మెట్రికు టన్నులూ లభించింది.

1960 జనవరిలో శుద్ధిచేసిన సీసం ఉత్పత్తి 310 మెట్రికు టన్నులు. 1959 జనవరిలో 399 మెట్రికు టన్నుల శుద్ధి చేసిన సీసం ఉత్పత్తి అయింది.

గన్నవరం ప్రాంత కాంగ్రెసు అభిమానుల సమావేశం

గన్నవరం, మార్చి 17

మార్చి 20 వ తేదీ మధ్యాహ్నము 12 గంటల నుంచి గన్నవరం జిల్లాకు యేరియా కాంగ్రెసు అభిమానుల, కార్యకర్తల సమావేశము గన్నవరం మండల కాంగ్రెసు సంఘ అధ్యక్షులు శ్రీ మూల్పూరి వెంకటేశ్వర రావు అధ్యక్షతన గన్నవరం తాలూకా కాంగ్రెసు ఆఫీసులో జరుగును.

శ్రీ రాజా రంగయ్య అప్పారావు (ఎం.ఎల్.ఏ. జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు), శ్రీ వెలివెల సీతారామయ్య శ్రీ లంకా కనకయ్య (గన్నవరం తాలూకా కాంగ్రెసు ప్రెసిడెంటు. వీరపల్లి పంచాయతీ ప్రెసిడెంటు), శ్రీ అట్లూరి వెంకట రత్నం (తాలూకా కాంగ్రెసు జాయింటు సెక్రటరీ), శ్రీ కలపాల సూర్యప్రకాశ రావు (గన్నవరం తాలూకా మాజీ కాంగ్రెసు ప్రెసిడెంటు), శ్రీ అక్కినేని భాస్కర రావు (విజయవాడ తాలూకా మాజీ కాంగ్రెసు ప్రెసిడెంటు), శ్రీ నండూరి సీతాపతి (గన్నవరంతాలూకా పంచాయతీ అధ్యక్షుల సంఘ సెక్రటరీ, తెంపల్లె పంచాయతీ ప్రెసిడెంటు), ఇంకా ఇతర పెద్దలు ఉపన్యసింతురు. కార్యకర్తలు అందరూ ఆయా గ్రామాలనుండి విరివిగా ప్రజానీకమును సమీకరించి ఈసభను దిగ్విజయము గావించాలని శ్రీ జాస్తి వెంకటేశ్వరరావు (గన్నవరం మాజీ పంచాయతీ ప్రెసిడెంటు) కోరుతున్నారు.

10 లక్షలుపైగా

(మొదటి పేజీ తరువాయి)

శ్రీ హనుమాంతయ్య ప్రశ్నకు ఆర్థిక మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి జవాబిస్తూ మెదక్ జిల్లా అందోలు తాలూకా రామాయంపేట పట్వారీ పన్నుమొత్తాలవర్తి ఫిరెట్లక్రింద 1955లో కొంతమొత్తం వసూలుచేసి పోస్టాఫీసులో కట్టలేదనీ పిమ్మట తహసిల్దారు ఆమొత్తం రాబట్టి పట్వారిని మాతిపసేల్‌ను సస్పెండ్ చేసి విచారణ సాగిస్తున్నారనీ తెలియబరిచారు.

ఉపముఖ్యమంత్రి శ్రీ కొండా వెంకటరంగారెడ్డి శ్రీ కాశిరెడ్డికి జవాబిస్తూ 1959లో ప్రజాధనం స్వాహా చేసిన నెల్లూరు జిల్లాకు చెందిన 47 గ్రామాలమున్సిఫులువారిపైగైకొన్న చర్యలవివరాలు తెలిపారు. వారిలో చాలమంది సస్పెండుచేయబడ్డారు. కొందరిని బర్తరఫ్ చేశారు; మరికొందరిపై ప్రాసిక్యూషన్ జరుపబడింది. శిస్తులు సరిగా వసూలుచేయనందున మరో 29 మంది మునిసిఫులు సస్పెండు చేయబడ్డారుకూడ.

.....

ఉప్పాడమత్స్యపరిశ్రమ మార్కెటింగ్ సంఘం

రిజిస్టర్ చేయించి అభివృద్ధి పరచాలని అధికార్లకు విజ్ఞప్తి

హైద్రాబాద్, మార్చి 17

తూర్పు గోదావరిజిల్లా ఉప్పాడ గ్రామపంచాయితీ అధ్యక్షుడు శ్రీ కె. నారాయణసింగ్ ఉప్పాడ మత్స్య పరిశ్రమ మార్కెటింగ్ సహకార సంఘాన్ని రిజిస్టరు చేయడానికి సత్వరం ఉత్తర్వుల్ని జారీచేయాలని మత్స్య పరిశ్రమశాఖ డైరెక్టర్‌నుకలసి విజ్ఞప్తి చేశారు.

లోగడనే ఉప్పాడ వెళ్లిన మత్స్య పరిశ్రమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ ప్రోత్సాహంపై యీసంఘంవారు రు. 1,000 సేకరించి కాకినాడ కేంద్ర సహకార బ్యాంకులో జమకట్టారు. శ్రీ చొక్కా అప్పారావు అధ్యక్షుడుగా, శ్రీ కె. నారాయణసింగ్ ఉపాధ్యక్షుడుగా, శ్రీయుతులునక్కా తాతబ్బాయి, కంబాల అప్పారావు, పరవల్ల హందయ్య, మెరుగుపని బుల్లోడు, బందన వీరరాజు, పాతెముసలయ్య, పిక్కి చిన్నయ్య సభ్యులుగా ఎన్నుకోబడినారు. ఆసమావేశానికికూడ డిప్యూటీ డైరెక్టర్ హాజరైనారు.

అయితే యింతవరకూ సంఘం రిజిస్టర్ కానందున షేరు ధనం యిచ్చిన చేపలవారిలో నిరుత్సాహం ఎక్కువవుతున్నదనీ, అందువలన రాజమండ్రిలోని అసిస్టెంట్ డైరెక్టర్ యీవిషయమై సత్వరం రిజిస్ట్రేషన్‌కు ఉత్తర్వులు జారీచేయాలనీ శ్రీ కె. నారాయణసింగ్ మత్స్యపరిశ్రమలశాఖ డైరెక్టర్, డిప్యూటీ డైరక్టర్‌లకు విజ్ఞప్తి చేశారు.

ఉప్పాడ సముద్రతీరానగలగ్రామం ఇక్కడ చేపల పరిశ్రమప్రధానమైనది. అపరిశ్రమనుఅభివృద్ధిచేయడానికిచాల అవకాశాలున్నవి.

.....

పిఠాపురం నియోజకవర్గం ఉపఎన్నిక

ఐదుగురి నామినేషన్లు

పిఠాపురం, మార్చి 17

శ్రీ వాడ్రేవు గోపాలకృష్ణ మృతివలన రాష్ట్ర శాసనసభకు పిఠాపురం నియోజకవర్గం నుండి జరుగుతున్న ఉపఎన్నికలో డా॥ తణికెల్ల సత్యనారాయణ (కాం), శ్రీమతి తణికెల్ల సత్యనారాయణ (డమ్మీ) శ్రీ పేకేటి తమ్మిరాజు (ప్రజాపార్టీ), శ్రీతుమ్మల సత్యానందం (డమ్మీ), శ్రీ సాకా సూర్యచంద్రరావు (హరిజన స్వతంత్రుడు) నామినేషన్లు దాఖలుచేశారు.

డా॥ తణికెల్ల సత్యనారాయణకు శ్రీ పేకేటి తమ్మిరాజుకు మధ్యపోటీ తీవ్రంగా ఉంటుందని భావించబడుతున్నది. మిగిలిన అభ్యర్థులు ముగ్గురూ ఉపసంహరించుకొంటారని తెలుస్తున్నది. కాంగ్రెసుఅభ్యర్థితరపున ప్రచారానికి అటవీశాఖామంత్రి శ్రీ పల్లంరాజు వచ్చి వెళ్ళారు. ప్రజాసార్టీ అభ్యర్థిని కమ్యూనిస్టులతో సహా ప్రతిపక్షాలన్నీ బలపరుస్తున్నవి.

2-3-60 నుండి విడుదల
నూయా ఆర్టు పిక్చర్స్
* మధు *

తా॥ మీనా కుమారి, కరన్‌దివాన్.
మీ అభిమాన థియేటర్లలో
హిందూస్థాన్ పిక్చర్స్ లిమిటెడ్ విడుదల
(Trupix)

25-3-60 నుండి విడుదల
నయా ఫిలిమ్స్
బొంబాయి బాబు

తా॥ దేవానంద్ & సుచిత్రాసేన్.
మీ అభిమాన థియేటర్లలో
సెలక్టు పిక్చర్ సర్క్యూట్ విడుదల
Trupix.

19 వ వారం
పద్మశ్రీ వారి
శ్రీ వెంకటేశ్వర మహాత్మ్యం
(బాలాజీ)
సాగర్
హైద్రాబాదు.
ఆటలు: 2-00, 6-00, 9-45 గం॥
(Trupix)

నేడు సా॥ 2-30 నుండి: చిత్రా- సికింద్రాబాదులో ప్రారంభం.
కుటుంబములకు అత్యుత్తమ సందేశమునిచ్చు అసమాన కథా వస్తువు.
ప్రతివారు తప్పక చూడ వలసిన చిత్రము,

శ్రీ సారథి స్టూడియోస్ వారి
కులదైవం
తారాగణం: అంజలీదేవి, గుమ్మడి, జగ్గయ్య, కృష్ణకుమారి, గిరిజ, చలం, రేలంగి.
2 వ సప్తాహోత్సవ వారము
దీపక్ మహల్ - హైద్రాబాద్.
ఆటలు: 2-15, 6-00 మరియు 9-30 గం॥
శ్రీనివాస పిక్చర్ ప్యాలెస్ - వరంగల్. పిక్చర్ ప్యాలెస్ - నిజామాబాదు.
(Trupix) —నవయుగ రిలీజ్.

మార్చి 25 వ తేదీ శుక్రవారం మ॥ 3-30 లకు
బ్రహ్మాండమైన విడుదల.
"ఘర్ సంసార్" నిర్మాతలు పుష్పా పిక్చర్స్, నిర్మాత ఎ. ఎ. నరసింహారావు మరో సంఘర్ష చిత్రాన్ని సమర్పిస్తున్నారు.
పుష్పా పిక్చర్స్ వారి
పహిలీరాత్

తా॥ నాసారాబ్ మోడి, నిమ్మి, నంద, లలితాపవార్, రెహమాన్, సుధేశ్‌కుమార్, జీవన్, శీలాకాశ్మీరి, జానీవాకర్.
దర్శకత్వం: పి. ఎల్. సంతోషి. సంగీతం: రవి. పాటలు: మజ్రూహ్.
ఒకేసారి
ప్రభాత్ హైద్రాబాద్. అలంకార్ సికింద్రాబాద్
(Trupix) జ్యోతి ఫిల్మ్స్ డిస్ట్రిబ్యూటర్స్ విడుదల.

Edited Printed and Published by N. NarothamReddy M. A. for the Golkonda PublicationsLtd at the Golkonda Printing Press Hyderabad (A.P.)